

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ నేరాంధ్రప్రదేశ్‌గా మారిపోయింది. వ్యవస్థలు చేస్తున్న హత్యలకు బడుగులు బలవుతున్నారు. దొంగతనం నేరం మోపి పోలీసులు వేధించడంతో నంద్యాలలో చిన్నబాబు అనే దళిత యువకుడు ప్రాణాలు తీసుకోవడం అత్యంత బాధాకరం.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



# తమ్మినేని లీలలు

## సీఎం మెప్పు కోసం రాజ్యాంగ విలువలకు తిలోదకాలు

**అక్రమార్జన కోసం అడ్డదారులు ◆ వ్యక్తిగత జీవితంలోనూ అదే విశృంఖలత**

**నకిలీ డిగ్రీతో లా కాలేజీలో అడ్మిషన్**

రాజకీయాల పట్ల ప్రజల్లో ఏవగింపు కలుగుతోందంటే అందుకు ప్రధాన కారణం అధికార పార్టీ నేతలు వాడుతున్న భాష, వారి అడ్డగోలు దోపిడీలే. అలాంటి వారిలో ముందు వరుసలో ఉంటారు మన శాసనసభాధ్యక్షుడు తమ్మినేని సీతారాం. ప్రతిపక్ష నేతలపై ఆయన నోరు పారేసుకుంటున్న తీరు, సాగిస్తున్న దూషణల పర్వంతెలిసిందే. అంతే కాకుండా తమ్మినేని కనుసన్నల్లో ఆయన కుటుంబ, మిత్ర, అనుచరగణం అక్రమార్జనలో మునిగి తేలుతున్నారు. శృతిమించిన సీతారామలీలలు ఆముదాలవలసలో కథలు కథలుగా చెప్పుకుంటున్నారు.

7,8



2

## వ్యవస్థలు చేస్తున్న హత్యలకు బడుగులు బలి

చంద్రబాబు ఆవేదన

## చంద్రబాబుపై సోము వీర్రాజు వ్యాఖ్యలు అభ్యంతరకరం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

6

వెంకటగిరిలో...

## టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తాం!



**చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం**

**చేనేత వస్త్రాలపై జిఎస్టీ భారం పడకుండా చూస్తాం**

4

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1720.5 కి.మీ. | 21-6-2023 నడిచిన దూరం: 16.8 కి.మీ. |
| --- | --- | --- |

చైతన్యరథం

## వెంకటగిరి నియోజకవర్గంలో..

# దుమ్మురేపిన యువగళం!



### జనసంద్రంగా మారిన లింగసముద్రం...
### రోడ్లపైకి భారీగా జనం
### అడుగడుగునా జన నీరాజనాల నడుమ యువనేత పాదయాత్ర

వెంకటగిరి:యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో దుమ్మురేపింది. భారీ గజమాలలతో యువనేతను సత్కరించి. అడుగడుగునా ప్రజలు యువనేతకు నీరాజనాలు పలికారు. 133వరోజు యువగళం పాదయాత్ర డక్కిలి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభం కాగా తొలుత లింగసముద్రం చేరుకుంది. యువనేత రాకతో లింగసముద్రం జనసంద్రంగా మారింది. లోకేష్ ని



చూసేందుకు మహిళలు. యువత. వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టీడీపి రూపొందించిన మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ హామీలను ప్రజలకు వివరించారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు. డక్కిలి శివార్లలోని ఎన్టీఆర్ కాలనీని సందర్శించిన లోకేష్ అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఎన్టీఆర్ బొమ్మ ఉన్నందుకు తమ కాలనీకి సౌకర్యాలు నిలిపివేశారని స్థానికులు వాపోయారు. రాబోయే టీడిపి ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కాలనీలో ఇళ్లు నిర్మిస్తుందని భరోసా ఇచ్చారు. డక్కిలి నుంచి ప్రారంభమైన పాదయాత్ర మాపూరు. నాగవోలు. మిట్టపాలెం మీదుగా వెంకటగిరి శివారు కమ్మపాలెం విడిది కేంద్రానికి చేరుకుంది. 133వరోజు యువనేత లోకేష్ 16.8 కి.మీ. దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1720.5 కి.మీ. పూర్తయింది. యువగళం పాదయాత్ర గురువారం వెంకటగిరి పట్టణంలో కొనసాగనుంది. వెంకటగిరి పాతబస్టాండులో నిర్వహించే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగించనున్నారు.

## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### సర్పంచ్ అయినందుకు అప్పులపాలయ్యాను!

సర్పంచ్ గా గెలిచాక పంచాయతీ ఖాతాలో పడిన రూ.5 లక్షలు ప్రభుత్వం లాగేసుకుంది. రూ.4 లక్షలు సొంత డబ్బులు ఖర్చు చేసి ఊర్లో బోర్లతో పాటు లైట్లు, పారిశుధ్యం పనులు చేశా. ప్రభుత్వం నుండి గ్రామాభివృద్ధికి ఎటువంటి నిధులు రాలేదు. సర్పంచ్ గా ఎన్నికైన పాపానికి అప్పులపాలయ్యాను. ఇప్పటికీ గ్రామంలో నీటి పారిశుద్ధ్యం, నీటి సమస్య తీవ్రంగా ఉన్నాయి. రాజకీయాల్లోకి ఎందుకు వచ్చామా అని బాధపడుతున్నా.

-సీహెచ్. నాగమణి, పాతనూళ్లపాడు సర్పంచ్

### పొలం ఉందని పెన్షన్ తీసేశారు

నాకు పెన్షన్ రాజశేఖర్ రెడ్డి హయాం నుండి వస్తోంది. కానీ వైసీపీ అధికారంలోకి రాగానే పెన్షన్ తొలగించారు. ఎందుకు తొలగించారని అడిగితే 5 ఎకరాల పొలం ఉంది అన్నారు. 5 ఎకరాలకు మించి ఉంటే పెన్షన్ తీయాలి.. కానీ 5 ఎకరాలే ఉన్నా తొలగించారు. పెన్షన్ వచ్చేలా చేస్తానని విఆర్ ఓ వెయ్యి తీసుకున్నాడు... అయినా రాలేదు. అప్లికేషన్ ఫారం మీద ఎమ్మార్వో, ఆర్ఐ సంతకాలు చేయలేదు. వాలంటీర్ సిద్ధార్థను అడిగితే నీకు దిక్కున్న చోట చెప్పుకోపో అంటూ దురుసుగా మాట్లాడాడు. ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు.

-ఎనగనూరు రత్నయ్య, పాటుమడుగు

### స్కూలుకెళ్లాలంటే 2 కి.మీ.నడవాల్సివస్తోంది!

మా గ్రామంలో దళిత కాలనీని పాలకులు, అధికారులు గాలికొదిలేశారు. కాలనీలో 50కుటుంబాలు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ మాకు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. అంతదూరం నడవలేక పిల్లలు స్కూలుకి వెళ్లడం లేదు. మా కాలనీలో 30 ఇందిరమ్మ ఇళ్ళుఉన్నాయి. అవి పాడైపోయి చాలా ఇబ్బందులు పడుతున్నాం. వైసీపీ ప్రభుత్వం మాకు రోడ్లు, తాగు నీరు, డ్రైనేజిలు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించడం లేదు. 1990 లో వేసిన రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి. మాకు ఉపాధి అవకాశాలు లేక రొయ్యలు, చేపల చెరువులపై కావలా పనులకు వలస వెళ్తున్నాం.

- రామయ్య, దందోలు గ్రామం, డక్కిలి మండలం.



చైతన్యరథం

# వెంకటగిరిలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేస్తాం!



- చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం
- చేనేత వస్త్రాలపై జిఎస్టీ భారం పడుకుండా చూస్తాం
- హ్యాండ్లూమ్ వస్త్రాలకు బ్రాండింగ్ కల్పిస్తాం
- ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలను ఆదుకుంటాం
- చేనేతలతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

వెంకటగిరి: టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెంకటగిరి లో మెరుగైన మోడల్ తో టెక్స్ టైల్ పార్క్ తీసుకొస్తాం, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గం డక్కిలిలో చేనేతలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికులను నేను దత్తత తీసుకుంటాను. చేనేత రంగాన్ని ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. జనతా వస్త్రాల పథకం తీసుకొచ్చి, చేనేత కార్మికులను ఆదుకుంది టిడిపి. మంగళగిరిలో వీవర్స్ శాల అనే కొత్త కాన్సెప్ట్ తీసుకొచ్చాం. గత టిడిపి ప్రభుత్వంలో ఒకే సంతకంతో రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేసింది టిడిపి. చేనేత కార్మికుల సమస్యల పై నాకు పూర్తి అవగాహన ఉంది. యార్న్ సబ్సిడీ, కలర్ సబ్సిడీ, పట్టు సబ్సిడీ అందజేసింది టిడిపి. ఆదరణ పథకంలో భాగంగా 50 శాతం సబ్సిడీ తో మగ్గాలు అందజేసింది టిడిపి. చేనేత కార్మికులకు పెన్షన్ ఇచ్చింది టిడిపి. కానీ మీరు పాలిచ్చే ఆవుని వద్దని తన్నే దున్నపోతు తెచ్చుకున్నారు.

## జగన్ వచ్చాక చేనేతల సబ్సిడీలన్నీ రద్దు!

జగన్ వచ్చిన తరువాత చేనేతకు ఇచ్చే అన్ని సబ్సిడీలు రద్దు చేశారు. యార్న్, కలర్, పట్టు సబ్సిడీ జగన్ ఎత్తేశారు. జగన్ పాలనలో 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క కుటుంబాన్ని కూడా ఆదు కోలేదు. నేతన్న నేస్తం అంటూ జగన్ మోసం చేసాడు. సొంత మగ్గం ఉంటేనే నేతన్న నేస్తం అంటూ కండిషన్స్ పెట్టాడు. జగన్ పాలనలో ఆప్కో ని భ్రష్టు పట్టించాడు. ఆప్కో భారీగా బకాయిలు పడింది. మార్కెట్‌తో లింక్ చేసినప్పుడు మాత్రమే చేనేత కార్మికులకు మేలు జరుగు



తుంది. చేనేత ను కాపాడటమే టిడిపి లక్ష్యం. హ్యాండ్ లూమ్‌లో కూడా అధునాతన టెక్నాలజీ వచ్చింది. చేనేత కార్మికుల శ్రమ తగ్గే అవకాశం ఉంది.

## జగన్ ప్రభుత్వం ఐపి పెట్టేసింది!

జగన్ ప్రభుత్వం ఐపీ పెట్టేసింది, అప్పుల్లో కూరుకు పోయింది. ఏపిపిఎస్సీని బలోపేతం చేసి హ్యాండ్ లూమ్ టెక్నాలజీ చదువుకున్న విద్యార్థులకు న్యాయం చేస్తాం. జగన్ పాలనలో సామాన్యులు బ్రతకడం కష్టంగా మారిం ది. అందుకే చంద్రబాబు గారు భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించారు. 18ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తాం. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పేరుతో రూ.15 వేలుఇస్తాం. ముగ్గురుపిల్లలు ఉంటే రూ.45వేలు ఇస్తాం.

## చేనేత కార్మికులు మాట్లాడుతూ...

హ్యాండ్ లూమ్ టెక్నాలజీ చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదు. మగ్గం వేసే వారిని మాత్రమే చేనేత కార్మికులుగా గుర్తిస్తు న్నారు. నేత లో ఉన్న ఇతర కార్మికులను కూడా గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చెయ్యాలి. జగన్ పాలన లో చేనేత కు వచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. చేనేత కార్మికుల కుటుంబం మొత్తం రోజంతా కష్టపడితే రూ.500కూడా రాని పరిస్థితి. చేనేతకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి. జగన్ పాలనలో రుణాలు అందడం లేదు. జగన్‌పాలనలో చేనేత ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వెంకట గిరి చేనేత ఉత్పత్తులను అమ్మడానికి ఒక కాంప్లెక్స్ కావాలి. చేనేత కార్మికులకు పెన్షన్‌తో పాటు ఆరోగ్య భద్రత కల్పించాలి. పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ ఉత్ప త్తుల మధ్య తేడా తెలిసేలా ప్రత్యేక బ్రాండింగ్ ఉండేలా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు కూడా మాకు రావడం లేదు.

## వెంకటగిరి చేనేతలను ఆదుకుంటాం!

వెంకటగిరి చేనేత కు బ్రాండ్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వెంకటగిరి చీరలు అమ్మ, బ్రహ్మణి కట్టుకుంటారు. వెంకటగిరి చేనేత కార్మికులను ఆదుకొనే బాధ్యత నాది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులను టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నేను ఆదుకుంటాను. నూతన డిజైన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. దానికి కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం తో కేంద్ర సంక్షేమ కార్యక్రమాలు కూడా చేనేత కార్మికులకు అందడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యార్న్, కలర్, పట్టు సబ్సిడీ లు తిరిగి అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టు రైతులను ఆదుకుంటాం. సొంత మగ్గం ఉన్న చేనేత కార్మికులకు ప్రతి నెలా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. చేనేత కార్మికులకు టిడ్కో ఇళ్లు అందజేస్తాం. చేనేత లో పెట్టుబడి తగ్గేలా చర్యలు తీసుకుంటాం. పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కి మధ్య తెలిసేలా ప్రత్యేక ట్యాగ్ రూపొందిస్తాం. ప్రత్యేక జోన్లు ప్రకటిస్తాం. చేనేత పై జీఎస్టీ భారం పడకుండా చూస్తాం. ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలను ఆదుకుంటాం.

### హ్యాండ్లూమ్ వస్త్రాలకు

## బ్రాండింగ్ కల్పిస్తాం

హ్యాండ్ లూమ్, పవర్ లూమ్ కి మధ్య తేడా తెలిసేలా ప్రత్యేక బ్రాండింగ్ తీసుకురావడం కోసం కార్యాచరణ రూపొందిస్తాం. హ్యాండ్ లూమ్ ఉన్న చోట పవర్ లూమ్ పెట్టకుండా నిబంధనలు రూపొందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాజకీయాలకు అతీతంగా చేనేత గుర్తింపు కార్డులు అందజేస్తాం. పట్టు రైతుల దగ్గర నుండి చేనేత లో రంగుల అద్దే కార్మికుల వరకూ అందరినీ ఆదుకుంటాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ పథకం తిరిగి ప్రారంభించి సబ్సిడీ లో పనిముట్లు అందజేస్తాం. మంగళగిరి లో టాటా కంపెనీ తో ఒప్పందం చేసుకొని ఒక పైలట్ ప్రాజెక్టు చేస్తున్నాం. మెరుగైన వసతులతో షెడ్లు నిర్మాణం చేసి చేనేత కార్మికులు అక్కడికి వచ్చి చీరలు నేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. తయారైన చీరలు టాటా ద్వారా విక్రయిస్తున్నాం. ఒక వేళ ఆ ప్రాజెక్టు సక్సెస్ అయితే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి చేనేత ఉత్పత్తుల ను మార్కెట్ కి లింక్ చేసి కార్మికులకు లబ్ధి చేకూరేలా చేస్తాం.







చైతన్యరథం

# క్రైస్తవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం!

- రాష్ట్రాభివృద్ధికి మీ వంతు సహకారం అందించండి
- ఎపిని నెం.1 చేయడమే చంద్రబాబునాయుడు లక్ష్యం
- క్రైస్తవులతో ముఖాముఖిలో యువనేత లోకేష్



వెంకటగిరి: మైనారిటీ కార్పొరేషన్ నుంచి రెండుగా విభజించి, క్రిస్టియన్లకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా క్రైస్తవ సోదరులకు న్యాయం చేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గం డక్కిలిలో క్రైస్తవ మతపెద్దలతో యువనేత ముఖాముఖిలో లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... మైనారిటీ కార్పొరేషన్ ను విభజించాలని మేము ప్రధానంగా ఆలోచిస్తున్నాం. దీని ద్వారా ముస్లిములు, క్రైస్తవులకు వేర్వేరు కార్పొరేషన్ ఉంటుంది. ఈ కార్పొరేషన్ ద్వారా శ్మశానాలు, చర్చిలకు స్థలాలు ఇవ్వడానికి అవకాశం ఉంది. కార్పొరేషన్ ద్వారా పాస్టర్లకు గౌరవవేతనం ఇవ్వడానికి అవకాశం లభిస్తుంది. ఏపీని అన్ని విధాలుగా నంబర్ వన్ చేసే మా ప్రయత్నంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని కోరుతున్నా. ఎపిని నెం.1 చేయడమే చంద్రబాబు లక్ష్యం. అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు కల్పించడంలో చంద్రబాబు బ్రాండ్ ను నిరూపిస్తాం.

### పాస్టర్లకు అండగా నిలుస్తాం!

స్థానికంగా సమస్య వస్తే స్పందించే వారు కరువయ్యారు. పాస్టర్లకు అండగా ఉండేందుకు పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తాం. ఈ బాధ్యతను చంద్రబాబు నాకు అప్పగించారు. పాస్టర్లకు అన్నివేళలా నేను అందుబాటులో ఉంటాను. ఏ సమస్య ఉన్నా నాతో చెప్పుకోవచ్చు. సంఘాల ఆస్తులను పరిరక్షించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. పాస్టర్లకు పెన్షన్లు ఇవ్వడం, తీసేయడంలో రాజకీయ జోక్యం అధికమైంది. ఓ పాస్టర్ రూ.30వేలు పెట్టి కారు కొంటే, దాన్ని ఆధారంగా చేసుకుని పెన్షన్ రద్దు చేశారు. వెంకటగిరి ప్రాంతంలో పరిశ్రమలు తీసుకురావాలనే బలమైన ఆలోచనతో ఉన్నాం. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలను తెచ్చి, క్రిస్టియన్ మైనారిటీలకు కూడా ఉపాధి. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఏపీపీఎస్సీ ని యూపీఎస్సీలా బలోపేతం చేసి, క్రమశిక్షణ మార్గంలో నడిపిస్తాం. క్రమం తప్పకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేస్తాం.స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెద్దఎత్తున ప్రోత్సహించి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం.

### 20లక్షల ఉద్యోగాలిస్తాం!

చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో సీఎం అయ్యాక 20లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. క్రిస్టియన్ మైనారిటీలతో మూడు నెలలకు ఒకసారి మీటింగ్ నిర్వహించి, సంబంధిత మంత్రి, అధికారులతో చర్చించి పాస్టర్ల సమస్యలను పరిష్కరిస్తాం. సమాజ అభివృద్ధిలో పాస్టర్లు కూడా భాగస్వామ్యం కావాలి. పెళ్లి రిజిస్ట్రేషన్ విధానంలోనూ కొత్త విధానాలను తెచ్చి, పాస్టర్లకు సహకరిస్తాం. పాస్టర్లు అడిగిన విధంగా ఐడీకార్డులు ఇస్తాం. గౌరవవేతనం ఇచ్చి క్రైస్తవుల పట్ల మా చిత్తశుద్ధిని నిరూపించుకుంటాం. సమాజం కలిసికట్టుగా, ప్రశాంతంగా, ఆనందంగా ఉండేందుకు అవసరమైన కార్యక్రమాలు మేం చేపడతాం. క్రైస్తవుల ప్రధాన సమస్య శ్మశానవాటిక. దీనిపై రాష్ట్రమంతా అధ్యయనం చేసి ఎంత భూమి ఎక్కడ కొనుగోలు చేయాలి/ సేకరించాలో నివేదిక తీసుకుని శ్మశానాలు ఏర్పాటు చేస్తాం. పాస్టర్లు స్వతంత్రంగా తమ సమస్యలను తామే పరిష్కరించుకునే వేదికను ఏర్పాటు చేస్తాం.

### క్రైస్తవ మత పెద్దలు మాట్లాడుతూ...

లూథరన్ చర్చికి చెందిన వేలకోట్ల ఆస్తులను వైసిపి నాయకులు కబ్జా చేసి, అన్యాక్రాంతం చేసి అమ్మేశారు. క్రిస్టియన్ మైనారిటీల ఆస్తుల పరిరక్షణ, సంక్షేమంపై దృష్టిపెట్టాలి.మా ప్రాంతంలో క్రైస్తవులకు శ్మశానం, కమ్యూనిటీహాలు లేదు. స్థానిక నాయకులు పక్షపాతంగా వ్యవహరించి పాస్టర్లను అవమానిస్తున్నారు, సమస్యలు సృష్టించి వేధిస్తున్నారు. వెంకటగిరిలో మేము గతంలో మగ్గాల పని చేసుకునే వాళ్లం. గిట్టుబాటు కాకపోవడంతో మగ్గాల పనికూడా నిలిపేసి, కూలి పనులకు వెళ్లాల్సి వస్తోంది. పెన్షన్ పునరుద్ధరించి ఆదుకోవాలని కోరారు.

# ఎన్టీఆర్ బొమ్మ ఉందని ఇళ్లపనులు నిలిపివేశారు!



లోకేష్ ఎదుట డక్కిలి ఎన్టీఆర్ కాలనీ వాసుల ఆవేదన

వెంకటగిరి నియోజకవర్గం డక్కిలి ఎన్టీఆర్ కాలనీని యువనేత నారా లోకేష్ సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... 2015-16లో 60మందికి ఇక్కడ ఇళ్లు మంజూరు చేశారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాకు బిల్లులు ఇవ్వకుండా పనులను అర్థంతరంగా నిలిపేశారు.మాకు బిల్లులు ఇప్పించి రోడ్లు, నీళ్లు, కరెంటు సౌకర్యం కల్పించాలని వైసిపి నాయకులను అడిగితే, ఇక్కడ ఉన్న ఎన్టీఆర్ బొమ్మ కూల్చేస్తే సౌకర్యాలు కల్పిస్తామన్నారు.మేం అభిమానంతో ఏర్పాటుచేసుకున్న విగ్రహాన్ని కూల్చబోమని ఖరాకండీగా చెప్పాం.దీంతో గత నాలుగేళ్లుగా మాకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడుతున్నారు.



### నారా లోకేష్ స్పందిస్తూ...

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచకానికి డక్కిలి ఎన్టీఆర్ కాలనీ పరాకాష్ట.ఎన్టీఆర్ బొమ్మ కూల్చేస్తే సౌకర్యాలు కల్పిస్తామనడం శాడిస్టు లక్షణాలు కాదా?కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్థంతరంగా నిలిచిపోయిన 2లక్షల ఇందిరమ్మ ఇళ్లకు మేం అదనంగా ఆర్థిక సాయం అందించి పూర్తిచేశాం.పేదలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న సైకో ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డక్కిలి ఎన్టీఆర్ కాలనీ ప్రజలకు సకలసౌకర్యాలతో ఇళ్లు పూర్తిచేసి అందిస్తుంది.

## లింగసముద్రం ప్రజలు

వెంకటగిరి నియోజకవర్గం లింగసముద్రం పంచాయతీ నాయుడుపాళెం, చాకలపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.చాకలపల్లి అరుంధతీవాడలో తాగునీటి స్కీము ప్రతి 10రోజులకు ఒకసారి రిపేరు వచ్చి, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం.తెలుగుగంగ మెయిన్ కాలువ 34.290 కిలోమీటరు వద్ద ఓటీ స్లూయిస్ ను గత ప్రభుత్వం మంజూరు చేసింది.ఈ ప్రభుత్వం వచ్చాక స్లూయిజ్ పనులను పట్టించుకోలేదు.నాయుడుపాళెం, చాకలపల్లి, పాతనాలపాడు, కొత్తనాలపాడు, మోపూరు కెజిపల్లి, యల్లావజ్జులపల్లి గ్రామాల రైతులం బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాం.ఓటీ స్లూయిస్ మరియు కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాం.తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి.

### నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దోచుకోవడంతప్ప రైతుల సంక్షేమంపై శ్రద్ధ లేదు.గత టీడీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294కోట్లు ఖర్చు చేశాం.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్లూయిస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.రక్షితనీటి పథకానికి రిపేర్లు పూర్తిచేసి, తాగునీటి సమస్యలేకుండా చేస్తాం.



## మిట్టపాళెం గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం మిట్టపాళెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారుమా గ్రామంలో చాలా సంవత్సరాలుగా వీధిరోడ్లు లేవు.తాగునీటికి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాం.మా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు.మా గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే తాగునీటి సమస్య తొలగిపోతుంది.కరెంటు కోతలతో సతమతమవుతున్నాం.

### నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రప్రజలకు శాపంగా మారింది.నాలుగేళ్ల జగన్ పాలనలో రోడ్లపై ఎక్కడా తట్టమట్టి పోసిన పాపాన పోలేదు.గత టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ. సిసి రోడ్లు వేశాం.30లక్షల ఎల్ ఈ డి వీధిలైట్లు ఏర్పాటుచేశాం.అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.ఎన్టీఆర్ సుజల ద్వారా మిట్టపాళెంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేస్తాం.



చైతన్యరథం

# చేనేతల బంగారు భవిష్యత్తు కోసం నారా లోకేష్ తొలి అడుగు

- వెంకటగిరిలో నేడుwww.weaversdirect.inవెబ్‌సైట్ ఆవిష్కరణ
- దళారీలు లేకుండా మంచి ధరకి చేనేతలే తమ ఉత్పత్తులు అమ్ముకునేలా ఏర్పాట్లు




చేనేత కార్మికుల వెతలు దగ్గర నుంచి చూశారు టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గంలో 30వేల మందికిపైగా ఉన్న చేనేత వృత్తి కళాకారుల కష్టాలు గమనించారు. క్షేత్రస్థాయిలో వారి సమస్యలు పరిశీలించారు. చేనేతల బంగారు భవిష్యత్తు కోసం చేనేతరంగ నిపుణులతో కలిసి చక్కనైన ప్రాజెక్ట్ రూపొందించి అమలు చేయవారంభించారు. అందులో లోటుపాట్లు సరిచేసుకుంటూ చేనేతలకి చేయూత అందించే మార్గానికి తొలి అడుగులు వేస్తున్నారు. దేశవ్యాప్తంగా జరీ చీరలకి ప్రసిద్ధి చెందిన వెంకటగిరిలో యువగళం పాదయాత్ర కొనసాగుతున్న సందర్భంలో తన కలల ప్రాజెక్ట్ ఆరంభానికి వేదికగా చేసుకున్నారు. చేనేతకి టెక్నాలజీ అనుసంధానం, కళాకారులకి భద్రమైన పనిపరిస్థితులు, దళారీలు లేకుండా తమ ఉత్పత్తులు తామే అమ్ముకునే వెసులుబాటు, యంత్రాలు సమకూర్చడం, ఆధునికకాలం అవసరాలకు అనుగుణమైన మోడళ్లు నేసేలా శిక్షణ వంటి అంశాలలో సాయం చేయనున్నారు. వెంకటగిరిలో గురువారం www.weaversdirect.in వెబ్ సైటుని నారా లోకేష్ ఆవిష్కరించనున్నారు.

# చంద్రబాబుపై సోము వీర్రాజు వ్యాఖ్యలు అభ్యంతరకరం

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**

రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన సీఎం వైఎస్ జగన్‌పై కేంద్రం చర్యలు తీసుకోవాలని తమ పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు డిమాండ్ చేస్తే సోము వీర్రాజుకు ఎందు కు అంత కోపం, అసహనం వచ్చిందో అర్థం కావడం లేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. చంద్రబాబునాయుడుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని బుధవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో పాలన గాడి తప్పినప్పుడు, అరాచకం రాజ్యమేలుతున్నప్పుడు ఆర్టికల్ 355 ప్రకారం కేంద్రం కలుగజేసుకునే అధికారం ఉందన్న విషయం సోము వీర్రాజు తెలుసుకోవాలన్నారు. గతంలో అనేక రాష్ట్రాల్లో ఇది జరిగింది. రాష్ట్రంలో దారుణాలు, నేరాలపై, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంపై కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా ఆందోళన వ్యక్తం చేసింది వాస్తవం కాదా? వివేకా హత్య



కేసు విషయంలో సిబిఐపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన దాడిని వీర్రాజు చూడలేదా? రోజూ రాష్ట్రంలో దళితులు, బడుగు వర్గాలపై జరుగుతున్న హింస కనపడలేదా? ఆయా రాష్ట్రాల్లో పరిస్థితులు చేజారినప్పుడు...కేంద్రం జోక్యం చేసుకునే అవకాశం, అధికారం ఉందన్న విషయాన్ని సోము వీర్రాజు తెలుసుకోవాలి. తాము జగన్ పై చర్యలు కోరింది కూడా ప్రజాస్వామ్య బద్ధంగా, చట్ట బద్ధంగానే అని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. నాడు మా ప్రభుత్వం ప్రజాస్వామ్యంబద్ధగా ఆలోచించింది కాబట్టే... ప్రతి పక్ష నేతగా ఉన్న జగన్ పాదయాత్రకు అనుమతి ఇచ్చామన్నారు. వైసీపీ మూకలు రాష్ట్రాన్ని చెరపట్టి చేస్తున్న విధ్వంసంపై పోరాడాల్సిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు... అధికార పార్టీని, ప్రభుత్వాన్ని వెనకేసుకు రావడానికి ప్రయత్నించడం దారుణం అన్నారు. ప్రత్యేక హెూదా తీసుకొచ్చి ప్రతి జిల్లాను హైదరాబాద్ మాదిరి అభివృద్ధి చేస్తానన్న జగన్ రెడ్డి హామీని అమలు చేయమని కోరడం తప్పా అన్నారు. జగన్ ను ప్రశ్నిస్తే మీకు వచ్చిన నష్టం ఏంటి? ప్రతిపక్ష పార్టీ పై విమర్శలు మాని ప్రజాసమస్యలు, ప్రభుత్వ అరాచకాలపై పోరాటాలు చేయాలని వీర్రాజుకు అచ్చెన్నాయుడు సూచించారు.

# దళితులకే రక్షణ కల్పించలేని దళిత హెూం మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

- ఇన్ని దాడులు జరుగుతుంటే కడప ఇంఛార్జ్ మినిస్టర్‌గా ఆదిమూలపు సురేష్ ఏం చేస్తున్నారు
- మండిపడ్డ తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు
- 16వ నెంబర్ జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం
- తెదేపా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళితులపై దమనకాండకు నిరసన

సొంత జిల్లా కడపలో దళితులపై హత్యలు, అత్యాచారాలు పెచ్చు మీరుతున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కనీసం స్పందిచండం లేదని తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్ రాజు విమర్శించారు. తెదేపా ఎస్సీ సెల్ ఆధ్వ ర్యంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళగిరి సమీపంలో బుధవారం నిరసన వ్యక్తం చేసి సీఎం జగన్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భం గా రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. జగన్ పాలనలో దళితులపై జరిగినన్ని దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు ఎన్నడూ జరగలేదన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే పరిస్థితి దారుణంగా తయారైంది. ఇటీవల పులివెందులలో జంజాల కృష్ణయ్య అనే దళితుడు దారుణహత్యకు గురయ్యాడు. కడప పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ డిప్యూటీ డైరక్టర్ గా పనిచేసిన డాక్టర్ అచ్చెన్నను వేధించి హతమార్చారు. అంతకు ముందు పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళపై అత్యాచా రం చేసి హత్య చేశారు. దళితులపై అత్యంత ఘోరంగా, పాశవికంగా దాడులు జరుగుతున్న ముఖ్యమంత్రి కనీసం స్పందించడం లేదన్నారు. దళిత హెూం మంత్రి ఉన్నప్పటి కీ ఉపయోగం లేదు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జగన్ రెడ్డి భజన చేయడం తప్ప ప్రజల బాగోగులు చూసే పరిస్థితి లేదు. యర్రగొం డ ఓపాలెంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడి కాన్వాయ్ ముందు చొక్కా విడిచి హడావుడి చేసిన మంత్రి ఆదిమూ లపు సురేష్ కడప ఇంఛార్జ్ మినిస్టర్‌గా ఉండి ఏం





చేస్తున్నారని రాజు ప్రశ్నించా రు. సీఎం సొంత జిల్లాలోనే ఇన్ని దారుణాలు జరుగు తుంటే ఎందుకు స్పందించడం లేదు? వైసీపీ ప్రభు త్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో దళితు లపై 6 వేలకు పైగా దాడులు జరిగినా వైకాపాలో ఉన్న ఒక్క దళిత నాయకుడు కూడా నోరు విప్పడం లేదన్నా రు. వైకాపా దళిత నాయకులను దళిత సమాజం దోషులు గా నిలబెట్టే రోజు దగ్గరలోనే ఉన్నాయి. దళితులకే రక్షణ కల్పించలేని దళిత హెూం మంత్రి వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఇలా ఉంటే నిరసనలో భాగంగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేసే సమయంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. దిష్టిబొమ్మ దగ్ధం చేయనీయకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులు ఎంఎస్ రాజు, ఇతర కార్యకర్తల ను అదుపులోకి తీసుకుని వ్యానుల్లోకి ఎక్కించి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

చైతన్యరథం

# తమ్మినేని లీలలు



క్రమేణా రాజకీయాల పట్ల ప్రజల్లో ఏహ్యభావం పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం రాజకీయ నాయకుల భాష, వ్యవహారతీరు. కొంతమంది నాయకులు సంయమనంతో వ్యవహరిస్తున్నా ఎక్కువ శాతం రాజకీయ విలువలకు తిలోదకాలిచ్చి, స్వార్థమే పరమావధిగా అడ్డదారులు తొక్కడం ప్రజాస్వామ్య ప్రియులకు ఇబ్బందిగా మారుతోంది. రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం వ్యవహారశైలి, నడవడిక తాను నిర్వహిస్తున్న ఉన్నత రాజ్యాంగ పదవికి కళంకం కలిగించే విధంగా ఉంది. అధికారం కోసం అహర్నిశలు వెంపర్లాడే సీతారాం స్పీకర్‌గా గద్దెనెక్కినప్పటి నుండి రాజ్యాంగ విధులు, నియమాలను ఉల్లంఘించి కేవలం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మెప్పు కోసమే వ్యవహరించడం ప్రజలను, పరిశీలకులను నివ్వెరపరుస్తోంది. శాసనసభ నిర్వహణ విషయాల నుండీ అక్రమార్జన కోసం పలు అడ్డదారులు తొక్కడం ఆయనకు పరిపాటి అయ్యింది. చట్టసభలో ప్రతిపక్షాల హక్కులను కాపాడవలసిన స్పీకర్ సీతారాం పూర్తిగా ముఖ్యమంత్రి జగన్‌పక్షం వహించి రాష్ట్ర ప్రభుత్వ రక్షణ బాధ్యతనంతా తన భుజాలపైనే ఉన్నట్లు బిల్డప్ ఇచ్చుకుంటున్నారు. శాసనసభలో ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. తాను స్పీకర్ అయినా అధికార వైసీపీ కార్యకర్తనేనని బహిరంగంగా ప్రకటించుకుంటూ ఆ విధంగా నడుచుకుంటూ ఆ పదవికే మచ్చ తెచ్చారాయన. ఈ విధంగా రాజ్యాంగ విలువలకే తిలోదకాలిస్తున్న తమ్మినేని సీతారాం వ్యక్తిగత జీవితంలో అదే విశృంఖలతతో నానా అడ్డదారులు తొక్కుతున్నారు.

గతంలో ఒక మహిళతో వివాహేతర సంబంధాలు నెరపి కుటుంబసభ్యుల, ప్రజల ఛీత్కారానికి గురయ్యారు. విలువల వన్నె తెలియని సీతారాం సభాధ్యక్షుడయినంత మాత్రాన సంస్కారవంతుడు అవుతాడని ఆశించడం అడియాసే కదా!

అనుకోకుండా రాష్ట్రంలో 2019లో రాజ్యాంగ పదవిని పొంది తన పక్షపాత రాజకీయ వైఖరితో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండ ఉందన్న ధైర్యంతో తమ్మినేని సీతారాం అక్రమార్జన కోసం పలు అడ్డదారులు తొక్కారు. ఆముదాలవలసలో తన విలాస భవనంపైకి కారు పోవడానికి ఎంతో ఖర్చుతో ర్యాంప్ వేయించుకుని ప్రజల ఛీత్కారానికి గురైనప్పటికీ ఆయనకు కనువిప్పు కలగలేదు. డబ్బే సర్వస్వమనుకునే తమ్మినేని తొక్కని అడ్డదారులు లేవు. శృతిమించిన సీతారామలీలలు ఆముదాలవలసలో కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. క్షేత్రస్థాయి నుంచి అందిన సమాచారం మేరకు తమ్మినేని కనుసన్నల్లో ఆయన కుటుంబ, మిత్ర, అనుచరగణం అక్రమార్జనలో మునిగి తేలుతున్నారు. ఆయన లీలలకు సంబంధించి కొంత సమాచారం చూడండిక...

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తొగరాంలో అగ్రికల్చర్ కాలేజ్ ఏర్పాటుకు అనుమతులిస్తే తమ్మినేని సీతారాం 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పంటలు పండని ఇసుక మేటల్లో కాలేజీ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున దందాకు పాల్పడ్డారు.

## భూములు మాయం

ఖాళీ భూములు కనిపిస్తే తమ్మినేని కుటుంబం గద్దల్లా వాలిపోయి భూములు మింగేస్తున్నారు.
ఆముదాలవలసలో ఒక వైశ్య కుటుంబంలో వచ్చిన విభేదాలు పరిష్కరించమని ఎమ్మెల్యే తమ్మినేని సీతారాంను ఆశ్రయిస్తే ఆయన కుటుంబం రంగంలోకి దిగి రూ.5 కోట్ల బంగ్లాను తన పేర రాయించుకుంది. తొగరాం గ్రామంలో ఎకరం భూమి రాత్రికి రాత్రే పట్టాలు పుట్టించి మాయం చేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అక్రమంగా పెట్రోల్ బంక్ నడుపుతున్నారు. ఆముదాలవలసలో 8 ఎకరాలు, బూర్జలో 21 ఎకరాలు, తొగరాంలో 41 ఎకరాలు బినామీ పేర్లతో తమ్మినేని కుటుంబం చేజిక్కించుకుంది. వీరి భూదాహానికి వందలాదిమంది రోడ్డున పడ్డారు. పేదల భూములు, గిరిజనుల భూములతోపాటు చేపల చెరువులు, కొండలు కూడా ఆక్రమించేశారు. వాటిలో తోటలు వేసి దర్జాగా సాగుచేసుకుంటున్నారు. పొందూరు, సరుబుజ్జిలి, ఆముదాలవలసల్లో చెరువులు ఆక్రమించి స్వాధీనం చేసుకున్నారు. బూర్జ మండలం పెయ్యలదేవుపేటలో దళితులు నివాసముంటున్న గ్రామకంఠం స్థలం కబ్జా చేశారు.

## తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ భాగోతాలు

అవినీతి, అరాచకంలో తండ్రి సీతారాంని మించి ఆయన తనయుడు చిరంజీవి నాగ్ కాలనాగులా ప్రజలను కాటేస్తున్నాడు. ఏదైనా, దేనినైనా ఖాళీగా ఉంటే చాలు సొంతం చేసుకోవటమే ఇతని ప్రత్యేకత. బెల్లుకోల రెవెన్యూ గ్రామం నందిగాంలో 10 హెక్టార్ల గ్రానైట్ భూమిని చేజిక్కించుకుని నిబంధనలకు విరుద్ధంగా రాత్రింబవళ్లు తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమ తవ్వకాలపై అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు.

చింతామణి రెవెన్యూ గ్రామం టెక్కలిలో 21 ఎకరాలు చిరంజీవి నాగ్ ఆక్రమణలోనే ఉన్నాయి.

కుటుంబాల మధ్య చిచ్చులు పెట్టి భూములు లాక్కోవడంలో ఇతడు సిద్ధహస్తుడు. హరిశ్చంద్ర జంతాయత్ కుటుంబంలో చిచ్చుపెట్టి దశాబ్దాల క్రితం వాళ్ల పేద గిరిజనులకు ఇచ్చిన భూములను వెనక్కు లాక్కున్నారు. వివరాల్లోకి వెళ్తే.. దశాబ్దాల కిందట లక్ష్మీకాంత్ జంతాయత్, హరిశ్చంద్ర జంతాయత్, జగన్నాథ్ జంతాయత్ కుటుంబాలు 80 ఎకరాల భూమిని గిరిజనులకు ఇచ్చారు. వారి కోడలు సరోజిని జంతాయత్‌ను అడ్డం పెట్టుకుని ఆ భూములు వెనక్కు లాక్కొని అందులో 20 ఎకరాలు అప్పగించి 60 ఎకరాలు మింగిన కాలనాగు తమ్మినేని కుమారుడే.

నేను ఓపెన్‌గా చెబుతున్నా.. పదవి మాత్రమే మీది.. కానీ పవర్ మాది.. ఇది గుర్తు పెట్టుకోండంటూ టీడీపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను పబ్లిక్‌గా స్పీకర్ తమ్మినేని సీతారాం పుత్రరత్నం చిరంజీవినాగ్ బెదిరించడం ఆముదాల వలసలో జరుగుతున్న చట్టవ్యతిరేక పనులకు అద్దం పడుతుంది.

ఆముదాలవలస బూర్జ మండలంలో కొబ్బరి, జీడి రైతుల కోసం టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్ ప్రతి కాంట్రాక్టు తమ్మినేని కుటుంబ సభ్యులే దక్కించుకున్నారు.

## ఇసుక దందా

ఇసుక అనేది ఆముదాల వలసలో అత్యంత ఖరీదైన వస్తువుగా మారింది. ఇందుకు తమ్మినేని కుటుంబ సభ్యుల ధనదాహమే కారణం. ప్రభుత్వం ఇసుక అమ్మకాలు నిర్వహించే సమయంలో ప్రత్యేకంగా ఒక మిషన్ సిద్ధం చేసి ఆన్‌లైన్ బిల్లులు మాదిరి బిల్లులు వచ్చేలా ప్రత్యేక పరికరం రూపొందించారు. దీనిమీద సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు లేవంటే ఏ విధంగా దందా కొనసాగిస్తున్నారో అర్థమవుతోంది. ఆముదాలవలసలో 12 ర్యాంపులు, పురోషోత్తమపురంలో 2 ర్యాంపులు, పెద్ద షవలాపురం, చెవుకులపేట, సింగూరు, అక్కవరం, దూసి ప్రాంతాల్లో ఉన్న ఇసుక ర్యాంపులన్నింటినీ తమ్మినేని కుటుంబ సభ్యులు ఆధీనంలోకి తీసుకుని రోజుకు 1500 లారీలు ఇసుక విశాఖకు తరలిస్తున్నాయి. నాగావళి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా తమ్మినేని గ్యాంగ్ చేస్తున్న ఇసుక దోపిడీకి భూగర్భ జలాలు కూడా పడిపోయి రైతులు రోడ్డున పడుతున్నారు.

## తమ్మినేని కుటుంబం అమ్ముకున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

| వివరాలు | పోస్టులు | వసూళ్లు (రూ.కోట్లలో) |
|---|---|---|
| పొందూరు డిగ్రీ కళాశాల | 30 | 1.55 |
| పొందూరు బాలుర రెసిడెన్షియల్ స్కూల్ | 20 | 1.00 |
| బీసీ రెసిడెన్షియల్ పాఠశాల | 20 | 1.00 |
| తొగరాం అగ్రికల్చర్ కళాశాల | 40 | 1.70 |
| తొగరాం పాలిటెక్నిక్ కళాశాల | 25 | 0.50 |
| హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్ | 50 | 2.00 |
| వాలంటీర్లు (రూ.5వేలు చొప్పున) | 500 | 0.25 |
| మద్యం దుకాణాల్లో సిబ్బంది | 300 | 5.00 |
| పవర్ స్టేషన్ ఆపరేటర్లు | 50 | 1.00 |
| అగ్రికల్చర్ మార్కెట్ యార్డు సిబ్బంది | 120 | 1.00 |
| ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం | | 5.00 |
| | మొత్తం | 20.00 |

(మిగతా వివరాలు 8వ పేజీలో)

చైతన్యరథం

# తమ్మినేని లీలలు



## వసూళ్ల దందాకు ప్రత్యేక ఏర్పాట్లు

అజయ్ : ఆముదాలవలసలో ఇసుక దోపిడీ మొత్తం ఇతని పర్యవేక్షణలోనే జరుగుతుంది. సాయంత్రానికల్లా సూట్‌కేసులు అందజేసి ఎంత ఇచ్చారో పుస్తకంలో నమోదు చేయాలి.

చిరంజీవి నాగ్: మైనింగ్, సెటిల్‌మెంట్లు, భూదందాలు, ఇతని ఆధ్వర్యంలో జరుగుతాయి.

వాణిశ్రీ (తమ్మినేని భార్య) : ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నుంచి వసూలు చేయడం, ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేయడంలో సిద్ధహస్తురాలు. అక్రమ వసూళ్లకు అకౌంటెంట్.

శ్రీరామమూర్తి : తమ్మినేని సీతారాంకు దూరపు బంధువైన ఇతను అధికారుల నుంచి, షాపుల నుంచి పైసలు వసూలు చేసే బాధ్యత నిర్వహిస్తుంటారు.

చనపల లక్ష్మీనరసింహం : ఎమ్మెల్యేతో ఏ పని ఉన్నా ఇతన్ని కలిసి కప్పం కట్టి పనిచేయించుకోవాలి.

## అక్రమార్జనతో కోట్లు కూడబెట్టారు

1. శ్రీకాకుళం న్యూ కాలనీలో 1000చ.గ. -రూ.10కోట్లు
2. విశాఖలో బీచ్ రోడ్‌లో బంగ్లా - రూ.15 కోట్లు
3. ఆనందపురంలో 60 ఎకరాలు - రూ.400కోట్లు
4. నూజివీడులో 80 ఎకరాలు - రూ.30 కోట్లు
5. ఆముదాలవలసలో 180 ఎకరాలు - రూ.25కోట్లు

## కాంట్రాక్టర్ల దగ్గర నుంచి వసూళ్లు

నాగావళి-వంశధార కాంట్రాక్టరు దగ్గర నుంచి రూ.10 కోట్లు, రెల్లగడ్డ రెనోవేషన్ కాంట్రాక్టర్ దగ్గర నుంచి రూ.10 కోట్లు, శ్రీకాకుళం, ఆముదాలవలస రోడ్డు కాంట్రాక్టర్ దగ్గర నుంచి రూ.20 కోట్లు వసూలు చేశారు.

## పోస్టింగ్‌ల కోసం రేట్లు

నియోజకవర్గంలో ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వాలంటే ప్రతి దానికి ఒక రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. ఎస్ఐకి రూ.5 లక్షలు, సీఐకి 10 లక్షలు, డీయస్పీకి 25 లక్షలు, జిల్లా స్థాయి అధికారుల నుంచి రూ.30 లక్షలు, సబ్ రిజిస్ట్రార్ పోస్టుకి రూ.25 లక్షలు వసూళ్లు. ఈ దందా ద్వారా ఏడాదికి రూ.50 కోట్ల మేర వసూళ్లు సాగిస్తున్నారు. ఉన్నత స్పీకర్ పదవిలో ఉన్న తమ్మినేని సీతారాం ఇకనైనా తమ లీలలకు తెరదించి రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతారని ఆశిద్దాం.

## తమ్మినేని నకిలీ డిగ్రీ భాగోతాలు



Sl. No.

Dr. B. R. Ambedkar Open University

Hyderabad, India

1791548430

Course: BCOM

Medium: TELUGU

This is to certify that the University has no objection to THAMMINENI SEETHARAM

son / daughter of SREERAMA MURTHY

prosecuting his / her studies in any other University.

Dated 30-08-2018

Registrar

ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలోని మహాత్మాగాంధీ లా కాలేజీలో మూడేళ్ల లా కోర్సు అడ్మిషన్ కోసం తమ్మినేని సీతారాం సమర్పించిన డిగ్రీ సర్టిఫికెట్లు నకిలీవే అని తేలింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదివినట్లుగా తమ్మినేని సర్టిఫికెట్లు సమర్పించారు. అయితే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ రికార్డుల్లో తన పేరు లేకుండానే సర్టిఫికెట్లు ఎలా వచ్చాయో స్పీకర్ తమ్మినేని సమాధానం చెప్పాలి. ఆయన డిగ్రీ చదివినట్లు ప్రకటించుకున్న నాగర్‌కర్నూలు స్టడీ సెంటర్ రిజిస్టర్‌లో అసలు ఆయన వివరాలే లేవు. ఆయన పేర్కొన్న హాల్‌టిక్కెట్టు కూడా వేరొకరి పేరుతో ఉంది. అలాంటప్పుడు ఆయన వద్ద ఉన్న సర్టిఫికెట్లు ఎవరు తయారు చేశారనే విషయం తేలాల్సి ఉంది. ఈ విషయమై టీడీపీ నాయకులు ఉస్మానియా యూనివర్శిటీ అధికారులను విచారిస్తే తమ్మినేని.. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ పరిధిలోని నాగర్‌కర్నూలు స్టడీ సెంటర్‌లో 2015-18 మధ్య(హాల్‌టిక్కెట్ 1791548430) బీకాం పూర్తిచేసినట్లు సర్టిఫికెట్లు సమర్పించారని యూనివర్శిటీ అధికారులు తెలిపారు. అందుకు సంబంధించిన కాపీలను ఓయూ అధికారులు ఇచ్చారు. వాటిపై టీడీపీ నాయకులు సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరగా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నాగర్‌కర్నూలు స్టడీ సెంటర్‌లో 2015 - 18 మధ్య మొత్తం 839 విద్యార్థులు చదివారని, వారిలో తమ్మినేని సీతారాం పేరు లేదని సమచార చట్టం అధికారులు స్పష్టం చేశారు. స్పీకర్ ఇచ్చిన సర్టిఫికెట్లు నకిలీవని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏవీఎన్ రెడ్డి కూడా తెలిపారు. దీన్నిబట్టి చూస్తే తమ్మినేని బీకాం డిగ్రీ సర్టిఫికెట్లు, ప్రొవిజినల్, మైగ్రేషన్, టీసీ అన్నీ కూడా నకిలీవే అని స్పష్టమవుతోంది. డిగ్రీ చదవకపోయినా చదివినట్లు దొంగ సర్టిఫికెట్‌తో అడ్మిషన్ పొందినందుకు ఆయనపై చర్య తీసుకోవాలి.

# పేరు తొలగించి అబ్దుల్ కలాంను అవమానించిన జగన్‌రెడ్డి

### పదవ, ఇంటర్ అత్యల్ప ఫలితాలకు సమాధానం చెబుతారు

### మాజీమంత్రి కేఎస్ జవహర్ విమర్శ

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనపరిచే విద్యార్థులకు ప్రోత్సాహకాలు సీఎం జగన్‌రెడ్డి పుట్టక ముందు నుంచే ఇస్తుంటే, ఆయనే ఈ పథకాన్ని కనిపెట్టినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటని టీడీపీ నాయకుడు, మాజీమంత్రి కేఎస్ జవహర్ విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వం యువత, విద్యార్థుల్లో స్ఫూర్తిని కల్పించేందుకు 'ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారాలు' పేరుతో పెద్దఎత్తున ప్రోత్సహకాలు అందజేసిందని బుధవారం ఒక ప్రకటనలో జవహర్ పేర్కొన్నారు. అబ్దుల్ కలాం పేరును తొలగించి దానిని జగనన్న ఆణిముత్యాలుగా మార్చి జగన్‌రెడ్డి అవమానించారన్నారు. 2019లోను జగన్ రెడ్డి 'అబ్దుల్ కలాం పురస్కారాల' పేరుతో అవార్డులు అందజేశారు. ఆ తర్వాత కలాం పేరును తొలగించి... వైఎస్ఆర్ పురస్కారాలుగా మార్చారు. 2020, 2021లో కరోనా కారణంగా పరీక్షలు నిర్వహించలేదు. దీంతో పురస్కారాలు అందించలేదు. కానీ గతేడాది పరీక్షలు నిర్వహించినా పురస్కారాలు అందించలేదు. ఈసారి



వైఎస్ఆర్ పేరు తొలగించి, జగన్‌రెడ్డి పేరు పెట్టుకొని విద్యార్థుల పథకాన్ని రాజకీయం చేశారు. సాధారణంగా ప్రతిభా పురస్కారాలను రాజకీయేతర రంగాల్లో ఉత్తమ సేవలు అందించినవారి పేర్లతో ఇస్తుంటారు. జగన్‌ను చూసి విద్యార్థులు ఏం స్ఫూర్తి పొందుతారు? ఏం నేర్చుకుంటారని జవహర్ ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి హయాంలో పదవ తరగతి ఫలితాలు 2021-22లో 67.26 శాతం, 2022-23లో 72.26 శాతం అంటే సరాసరి 69.76 శాతంతో రాష్ట్ర చరిత్రలోనే అత్యంత తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైంది. చంద్రన్న హయాంలో 92.90 శాతం మంది ఉత్తీర్ణత సాధిస్తే ఇప్పుడు అది దాదాపు 23.14శాతం తగ్గిపోయి... 69.76 శాతంగా నమోదైంది. ఇంటర్ మొదటి ఏడాదిలో 61 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 72 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. రాష్ట్రంలో 34 కేజీబీవీల్లో సున్నా ఫలితాలు వచ్చాయి. మంచి మార్కులు వచ్చిన విద్యార్థులకు ఆణిముత్యాలను ప్రకటించిన జగన్‌రెడ్డి మరి ఫలితాల్లో ఉత్తీర్ణులు కాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న దాదాపు 30 మంది విద్యార్థుల చావుకు ఆయనే కారణమా.. సమాధానం చెప్పాలని జవహర్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే విద్యా వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల మోడల్ స్కూళ్ల ఫలితాల్లో కడప జిల్లాదే చివరి స్థానం. ఈ జిల్లాలోనే దాదాపు 10వేల మంది ఫెయిల్ అయ్యారు. అన్ని సర్వేల నివేదికల్లోను విద్యా వ్యవస్థ నాశనం అయ్యిందనే చెబుతున్నాయి. ఆంగ్లం మోజులో మాతృభాషకు తూట్లు పొడుస్తున్నారు. ఒక్క డీఎస్సీ లేదు. 50,896 టీచర్ పోస్టులు భర్తీ చేయలేదు. ఉపాధ్యాయ నియామకాలు జరపకుండా రూ.2వేల కోట్లు మిగుల్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బైజూస్‌ను బేస్ చేసుకొని విద్యార్థుల పేరుతో ట్యాబ్ లు పంపిణీ చేస్తూ వందల కోట్లు కమీషన్లు దండుకుంటున్నారు. పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారు. నాడు నేడు పేరుతో వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని జవహర్ విమర్శించారు.

# వైసీపీ నేతలకు నచ్చినట్లు మారుతున్న ఓటర్ జాబితా

ప్రతిపక్షాల సానుభూతిపరులు, కార్యకర్తలు, మద్దతుదారుల ఓట్లను తొలగించి రానున్న ఎన్నికల్లో వైసిపి గెలవాలను కోవడం ప్రజాస్వామ్యానికి తల కొరివి పెట్టడమే. రాష్ట్రంలో ఇప్పుడు అదే జరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో అధికార పార్టీ ప్రతిపక్షాల ఓట్ల తొలగింపుకు,దొంగ ఓట్ల నమోదుకు శ్రీకారం చుట్టింది. అధికారంలో ఉన్నవైసిపి తన వాలంటీర్ల వ్యవస్థను ఉపయోగించి రాష్ట్ర వ్యాప్తంగా ఎడాపెడా ఓట్లు పీకేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నది. నిజంగా అనర్హుల ఓట్లను ఓట్లు తొలగిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు.కానీ ప్రధానంగా ప్రతిపక్షాల ఓటర్లను,సానుభూతి పరులను తొలగిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ఆదేశాలమేరకు వాలంటీర్లు ఆ భాధ్యతను నిర్వహిస్తున్నారు.ఎన్నికల విధులను వాలంటీర్లకు అప్పగించవద్దు అంటూ ఎన్నికల సంఘం మొక్కుబడి ఆదేశాలు ఇచ్చి చేతులు దులుపు కోవడంతో ఓటర్ల జాబితాలు వైసిపి నేతలకు నచ్చినట్లు మారిపోతున్నాయి.వైసిపి పై అసంతృప్తితో ఉన్నవారి వివరాలు స్వీకరించి ఓటర్ల జాబితా నుండి తొలగించడం,ఎన్నికల సంఘం కళ్ళు కప్పి ఓటర్లను ప్రభావితం చెయ్యడం,ఓటర్ల జాబితాలో వైసిపి మద్దతు దార్లను చేర్చుతున్నారు. విపక్షాల ఓట్లను జాబితానుండి తొలగించడం వాలంటీర్లు చేస్తున్న స్వచ్ఛంద సేవలు అని చెప్పాలి. ప్రతి పక్ష పార్టీల సానుభూతి పరులను గుర్తించి నకిలీ సంతకాలతో ధరకాస్తులు పెట్టి ఓట్లు తొలగిస్తున్నారు. జాబితా నుండి తొలగింపుకు గురైన ఓటర్లు ఎన్నో ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాము.అనేక ఎన్నికలో ఓట్లు వేసాము ఎప్పుడు మా ఓట్లు తొలగించలేదు.ఇప్పుడు మాత్రమే ఓట్లు తొలగించడం ఏమిటని ఓటర్లు వాపోతున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమై చర్యగా భావించాలి.దుర్మార్గమైన ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన ప్రతిపక్షాలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వుంది. అప్రమత్తతంగా లేకపోతె అధికారం కొరకు జగన్ రెడ్డి ఎన్నిఅడ్డదారులైనా తొక్కే ప్రమాదకారి. నిర్లక్ష్యం చెయ్యకుండా ఓటర్ల జాబితాను ప్రతిపక్షాలు ఎప్పటి కప్పుడు పరిశీలించాలి. గ్రామ స్థాయిలో వాలంటీర్లకు వున్న అధికారం సర్పంచులకు కూడా లేదు. వాలంటీర్లు అనే సమాంతర ప్రభుత్వ వ్యవస్థను సృష్టించి స్వీయ కార్యాలను చక్క బెట్టుకొంటున్నది జగన్ ప్రభుత్వం.వాలంటీర్లు విపక్షాల ఓట్లను తొలగిస్తూ జగన్ ప్రవేటు సైన్యంగా తమ జన్మను సార్ధకం చేసుకొంటున్నారు. ఒక పక్కన వాలంటీర్లు




ఎన్నికల కమిషన్ లో భాగం కాదని, ఎన్నికల ప్రక్రియలో వారు జోక్యం చేసుకుంటే చర్యలు తీసుకొంటాము అని ఎన్నికల కమీషనర్ హెచ్చరించినా, దొంగ ఓట్లు చేర్పిస్తున్నది, ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నదే వాలంటీర్లే అని ఎన్నికల సంఘం గుర్తించాలి. దొంగ ఓట్లు నమోదు చేశారని విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తప్పులు జరిగిన మాట వాస్తవమేనని,వందల సంఖ్యలో ఓటర్లు ఒకే అడ్రస్ లో ఉండడం తప్పేనన్నారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమీషనర్.దానికి పాల్పడ్డవారిపై తీసుకొన్న చర్యలేమిటి?ఈసారి ఆ తప్పు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారులు అంటూనే వుంటారు.కానీ జగన్ ప్రవేటు సైన్యం వాలంటీర్లు చేసేది చేస్తూనే ఉంటారు. చర్యలు లేకుండా ఉత్తిత్తి వార్నింగులకు,హెచ్చరికలకు వెనకడుగు వేసే ప్రభుత్వం కాదు. ఒక పక్కన వాలంటీర్లు ఎన్నికల కమిషన్ లో భాగం కాదని, ఓట్ల ప్రక్రియలో వారు జోక్యం చేసుకుంటే చర్యలు తీసుకొంటాము అంటున్నా దొంగ ఓట్లు చేర్పించడం. ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నదే వాలంటీర్లే.విశాఖపట్నం, విజయవాడ, గుంటూరులో ఒకే డోర్ నంబర్‌పై వందలాది ఓట్లు నమోదు కావడాన్నిఎన్నికల కమీషన్ సీరియస్ గా తీసుకోవాల్సి ఉంది. ఓటర్ల జాబితా నుండి ఎవరి పేరుఅయినా తొలగించాలి అంటే ఆ వ్యక్తికీ,లేదా కుటుంబ సభ్యులకు ముందుగా నోటీసు ఇవ్వాలి. కానీ విపక్షాల సానుభూతి ఓటర్లకు సమాచారం ఇవ్వకుండా ఓటు హక్కు తీసేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లపై ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా నోటీసులు ఇవ్వకుండానే తొలగిస్తున్నారు.రాజ్యాంగంలోని 324 అధికరణ ద్వారా తనకి దఖలు పడిన విస్తృత అధికారాలతో ఎన్నికల సంఘం పటిష్ట చర్యలు తీసుకోవచ్చు.ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా వ్యవహరించాలి. జగన్ రెడ్డి నియమించుకున్న వాలంటీర్లు ప్రజల సొమ్మునే జీతాలుగా తీసుకొంటూ ఓటర్ల వివరాలు అధికార పార్టీకి అందిస్తున్నారు.మొత్తం వాలంటరీ వ్య వస్థను వశం చేసుకొని తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చడానికి రాళ్లెత్తే కూలీలుగా మార్చారు. జగన్ రెడ్డి . తన రాజకీయ ప్రయోజనాలకోసం పెంచి పోషిస్తున్న ఈ వాలంటీర్ల వ్యవస్థ ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి కూడా చొరబడుతుంది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది,వాలంటీర్లను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎంప్లాయిమెంట్ సర్వేలో వారికి కేటాయించిన కుటుంబాల్లో అక్షరాస్యులు ఎంత మంది వున్నారు? వృత్తి రీత్యా ఎక్కడ వుంటారు?ఓటు నమోదు చేసుకున్నారా?ఏ రాజకీయ పార్టీ అంటే మీకు ఇష్టం అనే వివరాలు సేకరిస్తున్నారు. కావునా వాలంటీర్లు సేవ చేస్తున్నది ప్రజలకు కాదు. వైసిపి కి సేవ చేస్తున్నారు. పథకాలను ప్రజలకు సక్రమంగా అందించే పేరుతొ వాలంటీర్లను నియమించుకొని వారితో రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకొంటున్నారు జగన్ రెడ్డి .ఎన్నికలు ఏవైనా వాలంటీర్లు అధికారపార్టీ నాయకుల తరఫున ప్రచారం దగ్గర నుండి,ఓటర్లకు డబ్బులు పంపిణీ వరకు వారే చక్కబెడుతున్నట్లు సమాచారం . అంతే కాదు పథకాలన్నీ జగన్ రెడ్డి ఇస్తున్నారని,మళ్ళీ జగన్ సియం అయితేనే పథకాలు అమలు అవుతాయని ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. జగన్ గెలవక పొతే ఇళ్ల స్థలాలు రద్దు చేస్తారని లబ్దిదారులను బెదిరిస్తున్నారు. ప్రభుత్వ ఖర్చుతో పార్టీ జెండాలు మోయిస్తూ వారిని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటూ వారికి గౌరవ వేతనాలు,మొబైయిల్ చార్జీలు,అవార్డులు,సత్కారాలు కోసం ఏడాదికి రూ 1850 కోట్లు ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారు.అవికాక సొంత పత్రిక సాక్షి కొనుగోలుకు ఒక్కో వాలంటీరుకు నెలకు రూ 200 చొప్పున ప్రజల సొమ్మునే పంచి పెడుతున్నారు.జగన్ కళ్ళు,చెవులు వాలంటీర్లే. ఇప్పుడు వాలంటీర్లే కాకుండా రానున్న ఎన్నికల్లో వాడుకోవడానికి కొత్తగా గృహ సారధులను నియమించుకొన్నారంటే జగన్ రెడ్డి రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా పాతరెయ్య బోతున్నారో అర్ధం అవుతుంది.ఇంత అప్రజాస్వామిక విధానం ఏ రాష్ట్రంలోనూ లేదు.ప్రజా స్వామ్య బద్ధంగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియను కబ్జా చేసేలా నానా విధ అక్రమాలకు తెగపడుతున్నారు. వాలంటీర్లు ప్రజాధనాన్ని జీతాలు తీసుకొంటూ పాలక పక్షానికి ఊడిగం చేస్తున్నారు. ఏ విధంగా అయినా తిరిగి అధికారంలోకి రావాలన్నది సియం జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం. అందుకోసం అనైతిక రాజకీయాలు చేస్తున్నారు.కావునా ఇప్పటికైనా వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియకు దూరంగా వుండే విధంగా కఠిన చర్యలు తీసుకొని ప్రజాసామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘం పై బలంగా వుంది.

# మినీ మ్యానిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

- శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ నేత కన్నా సూచన -

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మహానాడు వేదికగా రూపొందించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని టీడీపీ నేత, మాజీమంత్రి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ శ్రేణులకు సూచించారు. బుధవారం పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ అధ్యక్షతన సత్తెనపల్లిలోని పీవీఎస్ కళ్యాణ మండపంలో టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన.. టీడీపీ భవిష్యత్ గ్యారంటీ పథకాలపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టాలన్నారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన కరప్రతాలను అందజేసి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే



లక్ష్యంగా పనిచేయాలని, విభేదాలు పక్కనపెట్టి కలిసి పనిచేయాలని కన్నా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ యల్లెడి రామస్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు చవటా శ్రీనివాసరావు, భీమినేని వందనా దేవి, ఆతుకూరి నాగేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య యాదవ్, సత్తెనపల్లి కౌన్సిలర్ అబ్రహం, బత్తుల చంద్రశేఖర్, కంబాల వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి పట్టణంలోని కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం చిత్రమాలిక





చైతన్యరథం

# రాజకీయ నాయకుడిలా సీఐడీ బాస్ మాటలు

- మైనర్ బాలికల రేప్ గురించి, ఫిర్యాదుల గురించి అసంబద్ధ వ్యాఖ్యలు
- మహిళల పట్ల అంత చులకన భావమా
- సీఐడీ చీఫ్‌గా సంజయ్ అనర్హుడు, వెంటనే రాజీనామా చేయాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



రామోజీరావు ఆధ్వర్యంలోని మార్గదర్శి సంస్థలు మూసివేయిస్తానని సీఐడీ చీఫ్ సంజయ్ పాత్రికేయుల సమావేశంలో వ్యాఖ్యానించడం సరి కాదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ....సంజయ్ చౌకబారు వ్యాఖ్యలు చేశారు. సీఐడీ చీఫ్ సంజయ్ హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం చాలా చౌకబారుతనంగా ఉంది. అంత ఉన్నత స్థితిలో ఉన్న పోలీస్ అధికారి రామోజీరావు మీద, మార్గదర్శి సంస్థల మీద అర్థరహితంగా వ్యాఖ్యానించడం పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చ. పోలీస్ అధికారిగా కాకుండా ఒక రాజకీయ నాయకుడిగా రామోజీరావుపై, మార్గదర్శి సంస్థలపై మాట్లాడటం అధికార పార్టీ పెద్దల మనోభావాలు తెలియజేయడమే. కోర్టులో నడుస్తున్న మార్గదర్శి వ్యవహారంపై సీఐడీ చీఫ్ సంజయ్ మాట్లాడుతూ ఆ సంస్థను మూసి వేయిస్తాననడం రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్య మాత్రమే. ఎవరో సూచించిన వ్యాఖ్యలు చేయడం కోసమే పోలీసు అధికారి సంజయ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మీడియాతో మాట్లాడినంత సేపు నిప్పుల కుంపటిపై కూర్చున్నట్లుగా మాటిమాటికి ఎవరో అందించిన స్లిప్పులు చూసి చదివారన్నారు. అది పోలీసులు అధికారులు తయారు చేసిన నోట్ కాదు. రాజకీయ ప్రేరేపితమని స్పష్టమైంది. రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకుంటే సంజయ్ తన పదవికి రాజీనామా చేసి వైకాపాలో చేరి రాజకీయాలు మాట్లాడాలి. హాలీవుడ్ వాళ్లు వచ్చి రాష్ట్రంలో సినిమాలు తీసే స్థాయికి చిత్ర పరిశ్రమను తీర్చిదిద్దిన రామోజీరావు లాంటి వ్యక్తిపై ఇష్టానుసారం ఆరోపణలు ఎలా చేస్తారు. సంజయ్ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన తీరు చాలా బాధాకరం. మాటీ మాటికి తన ప్రెస్ మీట్ లో మైనర్ బాలికల రేప్ గురించి, ఫిర్యాదుల గురించి అసంబద్ధంగా వ్యాఖ్యానించడం మహిళల పట్ల సంజయ్‌కి ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తోంది. జుగుప్సాకరంగా ఉన్న సంజయ్ వ్యాఖ్యాలు, ప్రెస్ మీట్ వీడియోలు డీఓపీటీ ముందు ఉంచుతాం. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతాం. తన ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న సంజయ్‌కి కూడా గతంలో పనిచేసిన సునీల్ కుమార్‌కు పట్టిన గతే పడుతుంది. మార్గదర్శి చందాదారులందరూ రామోజీరావుపై తిరుగుబాటు చేయండి అని ప్రోత్సహించినట్లుగా సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని వర్ల తప్పుపట్టారు. ఇలాంటి కక్షసాధింపు చర్యలకు ముఖ్యమంత్రి తక్షణమే స్వస్తి చెప్పాలని హెచ్చరించారు. ఈనాడులో తన బాగోతం, ప్రభుత్వ వ్యవహార శైలి గురించి రాయకుండా ఉంటే ఈ ప్రభుత్వం రామోజీరావు గురించి మాట్లాడకుండా ఉంటుందని స్పష్టమైంది. అందుకే వెంటనే సీఐడీ బాస్ సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని వర్ల డిమాండ్ చేశారు.

# మార్గదర్శిపై కుట్రలు ఫలించవు: ధూళిపాళ్ల

**ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోంది**

**ఆ సంస్థలో ఎటువంటి తప్పూ కనిపించడంలేదు**

**ఐపీఎస్ అధికారుల తీరు విస్మయం కలిగిస్తోంది.**

**అంతిమంగా న్యాయమే గెలుస్తుంది.**

మార్గదర్శిపై మరక వెయ్యాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారం కనిపిస్తుంది తప్ప ఆ సంస్థలో ఎటువంటి తప్పూ కనిపించడంలేదని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. ప్రశ్నించేవారిపై కక్ష, కార్పణ్యాలకు పాల్పడే ప్రభుత్వపెద్దల తీరు తనకు పెద్దగా ఆశ్చ ర్యం కలిగించలేదని, అయితే వాటిని నెరవేర్చేందుకు ఆలిండి యా సర్వీసెస్ అధికారులు చేస్తున్న ప్రయత్నం విస్మయం కలిగి స్తోందని నరేంద్ర ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రామోజీరావు నెలకొ ల్పిన సంస్థలు తెలుగు నేలకు గౌరవం తెచ్చాయన్నారు. అవి తెలుగు వారి జీవితంలో భాగం అయ్యాయన్నారు. కుట్రలతో వాటికి మకిలి అంటించడం ఓ వృథా ప్రయాస అన్నారు. త్వరలోనే వైఎస్ జగన్ అహంకారం



కుప్పకూలుతుంది.. అంతిమంగా న్యాయమే గెలుస్తుందని నరేంద్ర పేర్కొన్నారు.

# ఆడబిడ్డల రక్షణ విషయంలో ధృతరాష్ట్రుడిలా సీఎం తీరు

**జగన్మోహన్ రెడ్డి పాలనలో పెరిగిన దురాగతాలు**

**టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి**



నాలుగేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏలూరులో డెంటల్ కాలేజీలో పనిచేస్తున్న యడ్ల ఫ్రాన్సికా అనే యువతి విధులు ముగించుకొని రాత్రి పదిగంటల సమయంలో ఇంటికెళ్తున్న సమయంలో దుండగులు యాసిడ్ దాడి చేశారన్నారు. యువతిపై యాసిడ్ దాడి జరిగినప్పుడు ఘటనాస్థలానికి రాని పోలీసులు, టీడీపీ మహిళా నేతలు బాధితురాలిని పరామర్శించడానికి ఆసుపత్రికి వెళ్లగానే పోలోమంటూ వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు.

జగన్మోహన్ రెడ్డి అండతోనే మహిళలపై దుర్మార్గులు, దురాగతాలకు పాల్పడుతున్నారు. జగన్ సతీమణి భారతి ఆడబిడ్డల రక్షణ విషయంలో గాంధారి పాత్రకు పరిమితం కావొద్దని కోరారు. జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలన దుర్మార్గులు, దోపిడీదారులకు ఎక్కడలేని ధైర్యాన్నిచ్చిందన్నారు. యువత మద్యం, గంజాయి మత్తులో ఏంచేస్తున్నారో తెలియకుండా, తల్లి, చెల్లి, పరాయిస్త్రీ అనే భేదాన్ని మరిచి పైశాచికత్వానికి పాల్పడుతున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో 52వేలమంది మహిళలపై దురాగతాలు జరిగాయన్నారు. రోజుకి 35మంది ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. తల్లిని, చెల్లిని రాష్ట్రంనుంచి తరిమేసిన జగన్, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం న్యాయం చేస్తారని ఇప్పటికే ప్రజలు అనుకుంటున్నారు. కానీ ఆడబిడ్డల కన్నీళ్లు చూసి, ఓర్వలేకనే తాము ముఖ్యమంత్రిని, ఆయన సతీమణిని ప్రశ్నిస్తున్నామని సంధ్యారాణి అన్నారు. ఉత్తుత్తి దిశ యాప్ తో మహిళల్ని కాపాడుతున్నట్టు ఎన్నాళ్లు అబద్ధాలు చెబుతారు? నాలుగేళ్లలో ఎంతమంది దుర్మార్గుల్ని దిశ యాప్ తో మూడువారాల్లో శిక్షించారో ముఖ్యమంత్రి, హోంమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ నాలుగేళ్ల పాలనలో ఆడబిడ్డలపై ఇప్పటివరకు 10 యాసిడ్ దాడులు జరిగాయన్నారు. సీఎం ఇంటికి సమీపంలో తాడేపల్లి ఇసుక దిబ్బల్లో యువతిపై అత్యాచారంచేస్తే, ఇప్పటివరకు నిందితుడిని శిక్షించలేకపోయారన్నారు. గుంటూరు సమీపంలో రమ్య అనేయువతిని కర్కశంగా నడిరోడ్డుపై నరికి చంపినా ప్రభు త్వంలో చలనం రాలేదు. ఆడపిల్లలపై వేధింపుల్లో రాష్ట్రం దేశంలోనే 2వ స్థానంలో ఉందన్నారు. మాట్లాడితే నా అక్కచెల్లెమ్మలు అనే జగన్‌రెడ్డికి తన ప్రభుత్వంలో మహిళలపై జరిగే ఘోరాలు కనిపించడంలేదా? ఆడబిడ్డలరోదన.. వారి కుటుంబాల వేదన వినిపించడంలేదా అని సంధ్యారాణి ప్రశ్నించారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగితే వారిని పరామర్శించి వారి కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి వచ్చే టీడీపీ నేతల్ని, ప్రతిపక్షాలను అడ్డుకుంటున్న పోలీస్ వ్యవస్థ, బాధితురాళ్లకు ఎందుకు న్యాయం చేయలేకపోతోందని ప్రశ్నించారు. టీడీపీ మహిళా నేతలపై విమర్శలు చేయడానికి, దూషించడానికి పరుగు పరుగున మీడియా ముందుకొచ్చే వైసీపీ మహిళా నేతలు, మహిళా మంత్రులు తమ ప్రభుత్వ అండతో రెచ్చిపోతున్న దుండగుల్ని ఎందుకు నిలువరించలేకపోతున్నారు? ఆడబిడ్డల జోలికొచ్చిన వాళ్లు ఎవరైనాసరే కఠినంగా శిక్షించండి అని ముఖ్యమంత్రికి ఎందుకు చెప్పలేకపోతున్నారని అడిగారు. మాట్లాడితే చంద్రబా బుని విమర్శించడం, ఆయన కుటుంబాన్ని అగౌరవపర్చడం తప్ప ప్రజలకు, ముఖ్యంగా ఆడబిడ్డలకు ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు ఏం న్యాయం చేస్తున్నారన్నారు. అబద్ధాలు చెప్పేవారికి ఆస్కార్ అవార్డ్ ఇస్తే అది జగన్‌కే వస్తుంది. మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానన్న హామీని విస్మరించి, నాసిరకం మద్యం అమ్మకాలకు తోడు, గంజాయి, మాదక ద్రవ్యాలను రాష్ట్రంలో ప్రోత్సహించబట్టే ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి, తన పాలనలో మహిళలపై జరిగే దుర్మార్గాలను కట్టడిచేయాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# టీడీపీతోనే భవిష్యత్తుకు భరోసా





**- రాష్ట్రంలో బాగుపడింది జగన్ అండ్ కో మాత్రమే**

**- నాలుగేళ్లలో ఏపీలో పెరిగిన పేదరికం**

**- పేదరిక నిర్మూలనకే టిడిపి సూపర్ సిక్స్ మేనిఫెస్టో**

**అమరావతి:** వైసీపీ ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన భవిష్యత్ కు గ్యారెంటీ మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్య రథయాత్ర బస్సు యాత్ర బుధవారం జోన్-2 ఏలూరు, జోన్-3 చీరాల, జోన్-4 ఒంగోలు నియోజకవర్గాలలో జరిగింది.

### జోన్-2

వైసీపీ పాలనలో రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్, ఆయన మంత్రివర్గ సహచరులు, వైసీపీ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని నిలువునా దోచేశారని ఆరోపించారు. వైసీపీ చేతగాని పాలన మూలంగా ధనికులు మరింత ధనికులవుతుంటే, పేదలు నిరుపేదలుగా మారిపోయారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. తెలుగుదేశం మినీ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా చైతన్య రథయాత్ర ఏలూరు నగరంలో బుధవారం నాడు నిర్వహించారు. టిడిపి జోన్-2 నాయకులు నగరంలోని వివిధ ప్రాంతాలలో బస్సుయాత్ర నిర్వహించిన అనంతరం 11వ డివిజన్ లో రచ్చబండ ఏర్పాటు చేశారు. టిడిపి పాలనలో ఏలూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఏలూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బడేటి రాధాకృష్ణ వివరించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యనమల మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసమే టిడిపి సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో ప్రకటించిందన్నారు. సమాజంలో ప్రధాన వర్గాలైన యువత, మహిళలు, రైతుల ఆర్థిక ప్రగతి కోసం ఈ మినీ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని తెలిపారు. వైసీపీ పాలనలో కొత్త పరిశ్రమలు, కంపెనీలు రాక, ఉన్నవి కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం వల్ల యువత నిరుద్యోగంతో అల్లాడిపోతోందని అన్నారు. పొరుగు రాష్ట్రాలకు ఉపాధి కోసం వలస పోవాల్సిన దుస్థితిని మన రాష్ట్ర యువత ఎదుర్కొంటున్నారని యనమల విచారం వ్యక్తం చేశారు. టిడిపి పాలనలో నిరుద్యోగ యువతకు రూ.2500 భృతి ఇచ్చామని, దాదాపు 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ పాలనలో ఫిష్ స్టాళ్ళు, మటన్ షాపుల ఉద్యోగాలే దక్కాయన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.3000 భృతి ఇస్తామని, రాముని ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. మహిళలకు మహాశక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాల గురించి యనమల వివరించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం కోసం అన్నదాత పథకంలో రూ.20 వేలు ఇస్తామన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామన్నారు. ఇది శాంపిల్ మేనిఫెస్టో మాత్రమేనని, దసరా నాటికి అన్ని వర్గాల సంక్షేమానికి హామీలతో పూర్తిస్థాయి మేనిఫెస్టోను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో దోచుకున్న సంపదంతా జగన్ ఇడుపులపాయలో దాచుకున్నాడని, అందుకే రెండు వేల రూపాయల నోట్ల రద్దుకు టిడిపి ప్రతిపాదించిందని తెలిపారు. ఎన్నికలలో ధన ప్రలోభాలకు లొంగి ఓటు వేస్తే పేదలు ఇంకా పేదలయిపోతారని హెచ్చరించారు. పేదలు ధనికులుగా మారాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ఏలూరు నుండి బడేటి రాధాకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. మాజీ మంత్రి, టిడిపి జోన్-2 కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ వైసీపీ వైఫల్యాలను ఎండగట్టారు. ఇసుక దోపిడీ, మట్టి దోపిడి, ప్రకృతి వనరులన్నీ జగన్ అండ్ కో దోచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా జగన్ పాలిస్తున్నారని ఆరోపించారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ టిడిపి హయాంలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి అందించిన సేవలను గుర్తు చేశారు. తన అన్న బాటలో బడేటి చంటి కూడా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని అభినందించారు. రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ టిడిపి మీ ముందుకు వచ్చిందన్నారు. నాడు ఎన్టీఆర్.. నేడు చంద్రబాబు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేశారని చెప్పారు. మళ్ళీ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎంపి మాగంటి బాబు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మన రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ఆకతాయిల యాసిడ్ దాడిలో గాయపడి మరణించిన ఫ్రాన్సికాకు సభలో నివాళులర్పించారు. ఈ సభలో మాజీ మంత్రి పీతల సుజాత, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజ్, మాజీ ఎమ్మెల్యేలు పెందుర్తి వెంకటేష్, ఘంటా మురళి, పోలవరం ఇంఛార్జి బొరగం శ్రీనివాస్, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు కొత్త నాగేంద్రకుమార్, దాసరి శ్యామచంద్ర శేషు, డొక్కా నాథబాబు, జోన్-2 టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, టిడిపి జిల్లా నాయకులు పాలి ప్రసాద్, ఏలూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రెడ్డి చందు, నర్సాపురం పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, తెలుగుమహిళ నాయకురాలు వందనలి తదితరులు పాల్గొన్నారు.

### జోన్-3

చీరాల నియోజకవర్గంలో జోన్-3 పరిధిలో ఉన్న నాయకులు రాష్ట్రం శాంతియుతంగా ఉండాలని శివాలయం, చర్చి, మసీదులలో స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈపూరపాలెం కళ్యాణ మండపంలో చేనేత కార్మికులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ముక్కోణం పార్క్ నందు అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామం నందు కొనిజేటి చైతన్యపురి కాలనీ నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మనిఫెస్టో మీద చర్చ కార్యక్రమం నిర్వహించి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే ప్రజా సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని పార్టీకి చేరువ చేసే విధంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా బాధ్యత తీసుకోవాలని తెలుగుదేశం శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం స్థానికులతో కలిసి భోజనం చేశారు. అనంతరం నాయకులందరు కలిసి కొనిజేటి చైతన్యపురి కాలనీలో పల్లె నిద్ర చేశారు. చీరాల నియోజకవర్గం లో దయనియమైన రహదార్ల పరిస్థితి. ఈపురుపాలెం ఎన్టీఆర్ ఆటోనగర్ వద్ద సెల్ఫీ దిగారు. చీరాలలో చిన్న పాటి వర్షానికి జలమయమైన కావడంతో నాయకులు కొంత సేపు రిక్షా పై ప్రయాణించారు. చీరాల నియోజకవర్గంలో బస్సుయాత్ర ఈపూరిపాలెంలో పేరాల మసీదు సెంటర్ నుంచి గడియారు స్థంభం మీదుగా ముక్కోనపు పార్కు, దేవంగపూడి.

13లో






చైతన్యరథం

# టీడీపీతోనే భవిష్యత్తుకు భరోసా



(12వ పేజీ తరువాయి)

వేటపాలెం, చెల్లరెడ్డిపాలెం వరకు బస్సుయాత్ర జరిగింది. జోన్ 3 బస్సు యాత్రలో నక్కా ఆనందబాబు, ఏలూరు సాంబశివరావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధా, ఎం.ఎం.కొండయ్య, నరేంద్రవర్మ, పిల్లి మాణిక్యాలరావు, శ్రీరాం మాల్యాద్రి, కొనకళ్ల నారాయణ,ఎండీ నజీర్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**జోన్-4**

ఒంగోలు నియోజకవర్గంలో జరిగిన బస్సు యాత్రలో జోన్-4లో పరిధిలోని టీడీపీ నాయకులు పాల్గొని పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కొత్తపట్నం మండలం కే. పల్లెపాలెం గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. కొత్తపట్నం చింతల లో టిడ్కో గృహాలను సందర్శించారు. కొత్తపట్నం దగ్గర్లో గల బకింగ్ కెనాల్ బ్రిడ్జి వద్ద సెల్ఫీలు దిగారు. బకింగ్ కెనాల్ బ్రిడ్జిని టీడిపి ప్రభుత్వంలో 80% వర్క్ పూర్తి చేస్తే ఈ వైసిపి ప్రభుత్వం ఇప్పటి వరకు దానిని పూర్తి చేయలేదని విమర్శించారు. తూ తూ మంత్రంగా పనులు చేయడం తప్ప పూర్తి స్థాయిలో పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ వైసిపి ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తూ బకింగ్ కెనాల్ బ్రిడ్జి వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు సెల్ఫీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దామచర్ల జనార్ధన్, ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల సత్య పనబాక లక్ష్మి, పులవర్తి నాని, నరసింహ యాదవ్, నూకసాని బాలాజీ, దొరబాబు, ముత్తుముల అశోక్ రెడ్డి, హేమలత, గాలి భాను ప్రకాశ్, చెంగాల్ రాయుడు, గుడూరి ఎరిక్షన్ బాబు, శ్రీరామ్ చిన్నబాబు, డాక్టర్ హెలెన్ హేమలత, ఇనుగోలు సుబ్రహ్మణ్యం, పంతగాని నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
















చైతన్యరథం

## మినీ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ చేర్చే బాధ్యత సెక్షన్ ఇన్‌ఛార్జిలదే



టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత సెక్షన్ ఇన్‌ఛార్జిలదేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో ప్రచార కార్యక్రమానికి సంబంధించి కీలక సమావేశం నిర్వహించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన స్వగృహంలో రామగిరి మండల పరిధిలోని టీడీపీ నాయకులు, క్లస్టర్, సెక్షన్ ఇన్‌ఛార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మ్యానిఫెస్టోలోని ఆరు ముఖ్యమైన అంశాల గురించి సునీత వివరించారు. మహిళలు, యువత, రైతుల గురించి పూర్తి ఆలోచించి.. వారి భవిష్యత్‌కు లబ్ధి చేకూర్చేలా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. మహిళలకు ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అలాగే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. యువతకు 20లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన, అప్పటి వరకు 3వేల నిరుద్యోగ భృతి, మరోవైపు రైతులకు ప్రతి ఏటా 20వేల ఆర్థిక సాయం గురించి ప్రతి ఇంటికీ వెళ్లి చర్చించాలన్నారు. బీసీల రక్షణ కోసం ఏ రాజకీయ పార్టీ తీసుకోని విధంగా రక్షణ చట్టం తీసుకురావడం హర్షణీయమన్నారు. పూర్ టు రిచ్ అనేది ఏ విధంగా చేయాలో చంద్రబాబుకు బాగా తెలుసునన్నారు. కుటుంబ సారథులు ప్రతి రోజు కనీసం రెండు మూడు ఇళ్లకు వెళ్లి ఈ పథకాల గురించి వివరించాలన్నారు. చిన్న చిన్న విభేధాలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని.. ప్రతి ఒక్కరికీ పార్టీ గెలుపు తప్ప మరో ఆలోచన ఉండకూడదని సునీత ఆ మేరకు సూచించారు.

## విద్యుత్ ఛార్జీలు వ్యతిరేకిస్తూ గోరంట్ల భారీ ధర్నా

**- పేదవాడిపై అధిక విద్యుత్ ఛార్జీలను మోపుతున్న వైసీపీ ప్రభుత్వం -**




వైకాపా ప్రభుత్వం పదే పదే పెంచిన విద్యుత్ ఛార్జీలు,ట్రూ అఫ్ చార్జీలు,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ బుధవారం రాజమండ్రి ఎస్ఈ ఎలక్ట్రికల్ ఆఫీస్ వద్ద రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి,ఎస్సీ ఎలక్ట్రికల్ ఆఫీస్‌కి వెళ్లి ఎలక్ట్రికల్ డిఈకి విద్యుత్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ అధికారం చేపట్టిన నాలుగు ఏళ్లలోనే ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని, గత ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వస్తే 200 యూనిట్ల లోపు వినియోగించే విద్యుత్తును ఉచితంగా అందిస్తామని,విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ నేడు మాట తప్పి విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను బాదా పేడుదుతున్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెరిగాయంటే దానికి కారణం నాణ్యమైన కరెంటు అందిస్తున్నాము అని చెబుతున్న వైకాపా నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉందని గోరంట్ల ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు మార్చారు, కానీ 2022 నుంచి విద్యుత్ లోటు కనిపిస్తోంది. కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ మిగులు విద్యుత్ రాష్ట్రాల సరసన ఉండేది. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 2022లో మొదటిసారిగా పవర్ హాలిడే ప్రకటించారని గోరంట్ల మండిపడ్డారు. మోటార్లకు మీటర్,రైతులకు సకాలంలో ప్రత్యక్షనగదు చెల్లింపులు చేయకుండా స్మార్టమీటర్లపేరుతో ప్రభుత్వం చెయ్యాలనుకుంటున్న దోపిడీని ప్రజలు ఒప్పుకునే పరిస్థితిలో లేరన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

## 17వ రోజు "ఇంటింటికి మీ చల్లా రామచంద్రా రెడ్డి"



17వ రోజు "ఇంటి ఇంటికి మీ చల్లా రామచంద్రారెడ్డి" కార్యక్రమానికి చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రొంపిచర్ల మండలంలో బండకింద పల్లి పంచాయతీ మట్లలోళ్లపల్లి కంమొల్లపల్లి హనుమంతరాయ పేట హరిజనవాడ గ్రామాల్లో మండల నాయకులు పెద్దయెత్తున పాల్గొని చల్లాకి గజమాలతో ఘన స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా చల్లా తెలుగుదేశం పార్టీ "మినీ మ్యానిఫెస్టో" కరపత్రాన్ని ఇస్తూ ఇంటి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఎంత అవశ్యం ఉందొ ప్రజలకు తెలియజేశారు.

## టీడీపీతోనే భవిష్యత్ గ్యారెంటీ

**- విజయవాడలో టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం**



వైసీపీ పాలనలో నిత్యవసరాల ధరలు పెరుగుదలతో పాటు, సామాన్యులపై అధికంగా పన్నుల భారాలు మోపి ప్రజల్ని పీక్కుతింటున్నారని టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని అన్నారు. వైసీపీ పాలనలో గాడితప్పిన పాలనకు తిరిగి పూర్వవైభవం రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు విజయాడలోని నిర్వహించిన ఇంటింటికి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొన్నారు. ఈ మేరకు టీడీపీ ఆధ్వర్యంలో రూపొందించిన కరప్రతాలను పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలో వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. రాష్ట్రానికి చంద్రబాబు అవసరం ఉందని, వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ప్రసాద్ కోరారు.

## వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

**- నెల్లూరు జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి మండిపాటు**



వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, ఏపీ అంటేనే డ్రగ్స్, మద్యం, అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ గా జగన్ రెడ్డి మార్చేశారని నెల్లూరు జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మకూరు నియోజకవర్గం, అనంతసాగరం మండలం పరిధిలోని వడ్డీపాలెం గ్రామానికి చెందిన బీసీ మహిళపై అత్యాచారం చేసిన వ్యక్తిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అత్యాచారానికి గురైన మహిళను బుధవారం పనబాక భూలక్ష్మి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారయన్నారు. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో మహిళలపై రోజురోజుకు దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. కావలి నియోజకవర్గంలో అప్పు తీర్చలేదని దౌర్జన్యంతో వైసీపీ నాయకుడు పార్వతి అనే మహిళను రక్తం వచ్చేలా విచక్షణా రహితంగా దాడి చేసినా పోలీసులు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. బతుకుతెరువు కోసం నెల్లూరు వచ్చిన శ్రీకాకుళం మహిళపై గ్యాంగ్ రేప్ కు పాల్పడిన వ్యక్తుల్ని ఇంత వరకు అదుపులోకి తీసుకోలేదన్నారు. డ్రగ్స్, మద్యం మత్తులో మహిళలు జీవితాలు నాశనం అవుతున్నాయని, రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్న మహిళకు ఈ నేరాలు కనిపించడం లేదా? అని నిలదీశారు. ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన దిశ యాప్ దిక్కులేని యాప్ లా మారిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి కోమరి విజయమ్మ, ఆత్మకూరు నియోజకవర్గ మహిళ అధ్యక్షారాలు కొరపాటి మంజుల, పార్లమెంట్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీదేవి, పార్లమెంట్ సెక్రటరీ బట్ట ప్రమీలమ్మ, నెల్లూరు రూరల్ మహిళా ప్రధాన కార్యదర్శి మస్తాన్ బి, కార్యదర్శులు బుజ్జమ్మ, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వైసీపీ దుర్మార్గ పాలన అంతానికి టీడీపీ పోరాటం

- మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ -





వైసీపీ ప్రభుత్వం దుర్మార్గ పాలనకు చెక్ పెట్టేందుకు తెలుగుదేశం పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లు అధికారంలో ఉన్నా గ్రామీణ ప్రాంతాలు కుంటిపడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు కేటాయించిన నిధులను దారిమళ్లించారని వైసీపీపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. కార్పొరేషన్లను ముక్కలు చేసి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిర్వీర్యం చేయడంతో పాటు సబ్ ప్లాన్ నిధులను సైతం వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ వైసీపీ ధ్వంసం చేస్తున్నారు. విద్యుత్తు ఛార్జీలు, ఇంటి పన్నులు పెంచి సామాన్యుల బతుకులను దుర్భరం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలను అనేక రకాలుగా మోసం చేస్తూ వారిపై పెనుభారం మోపుతున్నారు. రాష్ట్రంలో మట్టి, ఇసుక, మైనింగ్, లిక్కర్, రేషన్ బియ్యం మాఫియా అవినీతి, అక్రమాలు, ఇసుక మాఫియా, ఇలా ఎన్నో అరాచకాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని నాశనం చేస్తూ అవినీతి రాజ్యమేలుతుందని కోండ్రు మండిపడ్డారు.ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రం కోలుకోలేనంతగా దెబ్బతింటుందన్నారు. వైకాపా పాలనలో రాబందుల్లా ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని ఎద్దేవా చేశారు. విధ్వంసమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతుందన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అట్టడుగు స్థానానికి దిగజారిందని మండిపడ్డారు. మహానాడు వేదికగా చంద్రబాబు రూపకల్పన చేసిన మానిఫెస్టోతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సైకో పోయి సైకిల్ వస్తేనే రాష్ట్ర ప్రగతి అని కోండ్రు అన్నారు.అనంతరం సంతకవిటి మండలం టీడీపీ మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కోళ్ళ అప్పలనాయుడు మాతృమూర్తి పుణ్యవతి పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. రాజాం మండలం గొల్లపేట, కొరాది లక్ష్మీపురం, మోగిలివలస, రాజీపేట గ్రామంలో వివిధ శుభకార్యాల్లో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు టీడ్కో ఇళ్లు కేటాయించాలి

- లేదంటే రిలే నిరాహార దీక్షలు చేపడతాం
- ప్రభుత్వానికి టీడీపీ నేత వర్మ హెచ్చరిక



టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు వెంటనే అందించాలని, లేదంటే పిఠాపురంలో పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎస్.ఎస్.ఎస్ వర్మ వ్యాఖ్యానించారు. టిడ్కో ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడ్కో ఇళ్లపై కక్ష కట్టిందని, పార్టీ రంగులు వేస్తూ పైసాచిక ఆనందం పొందుతున్నారన్నారు. పేదలకు వైసీపీ ప్రభుత్వం అందించిన సెంటు పట్టాలో సైత ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలన్నారు. సెంటు పట్టాలను సైతం వైసీపీ నేతలు అక్రమించుకోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుప్రోలు శ్రీను, రెడ్డం భాస్కర రావు, సోము సత్యనారాయణ, సురవరపు సుబ్బారావు, నల్ల శ్రీను, అల్లవరపు నగేష్, మసకపల్లి రాజా, సీరం సత్తిబాబు, కోళ్ళ బంగారు బాబు, వరద సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభంజనాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదు

- మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి -



రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధముగా ఉన్నారని చంద్రబాబు ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి అన్నారు. శృంగవరపుకోట మండలం, తిమిడి గ్రామంలో ఎస్.కోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బుధవారం టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆ గ్రామ మహిళలు హారతులిచ్చి బ్రహ్మరథం పడుతూ, సన్మానించారు. శృంగవరపుకోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి చేతకాని పాలనలో ఆంధ్ర రాష్ట్రము అన్ని రంగాల్లో దివాళా తీసిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై పది లక్షల కోట్లు అప్పుల బారిన మోపి తన గొప్పలు కోసం రాష్ట్ర ప్రజలను తిప్పలు పెడుతున్నారని అన్నారు. ఈ నాలుగేళ్లలో కేవలం 8-9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై యాభైయారు వేల కోట్ల రూపాయలు భారం వేసి దొంగ దెబ్బ తీశారని అన్నారు. ఈ మేరకు మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తిలో భాగంగా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు చాలా మేలు కలుగుతుందని, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వివరిస్తూ, క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభ్యుత్వం యొక్క వైఫ్యలాలను ఎండ కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, తిమిడి గ్రామ కమిటీ అధ్యక్షులు రాయవరపు రవి శంకర్, ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, రైతులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పంట అమ్ముకోవాలంటే కప్పం కట్టాలా.?



ఉయ్యూరులో మార్క్ ఫెడ్ ఏర్పాటు చేసిన పసుపు కొనుగోలు కేంద్రానికి వచ్చిన లోడును దించకుండా సిబ్బంది వేధించడాన్ని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి తప్పు పట్టారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవాలంటే అధికారులు డబ్బులు డిమాండ్ చేయడానికి సిగ్గుపడాలన్నారు. మార్కెట్ యార్డ్‌లోని పసుపు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం టీడీపీ నేతలతో కలిసి పరిశీలించారు. నాలుగు రోజులైనా ట్రాక్టర్ నుండి పసుపు లోడును అన్‌లోడ్ చేయకుండా అధికారులు సిబ్బంది వేధిస్తున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. ఈ మేరకు రైతుల సమస్యను మార్కెట్ యార్డ్ డిఎం మురళికి దృష్టికి గురుమూర్తి తీసుకొచ్చారు. అన్నం పెట్టే రైతన్నలను లంచాల పేరుతో వేధించడానికి మనసు ఎలా వస్తుందని సిబ్బందిని నిలదీశారు. విత్తనాలు ఇవ్వడానికి, ఎరువులకు, పంటకు ఇన్సూరెన్స్ కల్పించడానికి, చివరికి పంట కొనుగోలు కూడా లంచం డిమాండ్ చేయడం దుర్మార్గమన్నారు. అధికారులు స్పందించి తక్షణమే పంట కొనుగోలు చేపట్టాలని, లేదంటే మార్కెట్ యార్డ్ ముందు ఆందోళన దిగుతామని హెచ్చరించారు.

# యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

- టీడీపీతోనే బీసీల అభివృద్ధి: కాపులూరు చెంచు రామయ్య ఆచారి -



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చిట్టమూరు పర్యటనను జయప్రదం చేయాలని బీసీ సెల్ మండల అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య కోరారు. యువగళం పాదయాత్ర విజయవంతం చేసేందుకు స్థానిక బీసీ నాయకులు, కార్యకర్తలతో కాపులూరి చెంచురామయ్య అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లోని బీసీలకు న్యాయం చేసిన సంక్షేమ సారథి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో కులవృత్తులు, చేతివృత్తులు, అన్ని రంగాల వారికి న్యాయం జరిగిందన్న ఆయన అధికారం చేపట్టిన వైకాపా బీసీలకు అన్యాయం చేసిందని,బీసీలు కలిసికట్టుగా బుద్ధి చెప్పాలన్నారు. లోకేష్ బాబు పాదయాత్రను జయప్రదం చేసేందుకు పార్టీలు కతీతంగా బీసీలందరూ ఒక్కటై జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య,బీసీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఈబీసీలకు జగన్‌రెడ్డి మోసం:

**కాపు :**

- కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాల్లోని పేదలకు విద్య, ఉద్యోగాల్లో 5% రిజర్వేషన్ కల్పిస్తే.. జగన్ రెడ్డి రద్దు చేశారు. కాపు కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు ఇవ్వకపోగా.. గత ప్రభుత్వ హయాంలో అర్హులుగా గుర్తించిన సుమారు 47వేలకు మంది దరఖాస్తులను రద్దు చేశారు. కాపులకు కల్పించిన రిజర్వేషన్ను రద్దు చేసి గ్రామ, వార్డు సచివాలయాల్లో 14,343 మందికి ఉద్యోగాలు దూరం చేశారు.
- కాపుల కోసం ప్రత్యేకంగా ఒక్క పథకం కూడా అమలు చేయలేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల్లోని మహిళలకు ఇచ్చే పథకానికే కాపు నేస్తం అని పేరు పెట్టి మాయ చేస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఎంతమంది ఉన్నారో లెక్కగట్టి వారికిచ్చే పెన్షన్, అన్ని వర్గాల్లోని వారికి ఇచ్చే రేషన్, రైతు భరోసా, పంటల బీమా, తల్లులకు ఇచ్చే అమ్మఒడి, వాహనమిత్ర, చివరకు ఆరోగ్యశ్రీ కూడా కలిపి అదే వారి సంక్షేమం అంటూ ప్రచారం చేస్తున్నారు.

**బ్రాహ్మణ :**

- బ్రాహ్మణ సంక్షేమానికి గతంలో ఏటా రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేస్తే.. జగన్ రెడ్డి పాలనలో బడ్జెట్ కేటాయింపులూ లేవు, ఖర్చులూ లేవు.
- రెడ్డి, కమ్మ, క్షత్రియ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ.. 21.05.2021న ఉత్తర్వులిచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం.. నాలుగేళ్లలో రూపాయి ఖర్చు చేయలేదు, ఒక్కరికీ రుణం ఇవ్వలేదు. పైగా దేవాలయాలపై దాడులు చేస్తూ వాటి పవిత్రతను దెబ్బతీస్తూ బ్రాహ్మణుల్ని అవస్థలకు గురి చేస్తున్నారు.

**ఈబీసీలకు చంద్రన్న సంక్షేమం :**

- అగ్రవర్ణాల్లోని పేదల సంక్షేమమే లక్ష్యంగా చంద్రన్న ప్రభుత్వం విశేషమైన కృషి చేసింది. పార్లమెంటులో అగ్ర వర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మద్దతు తెలిపారు. దేశంలోనే మొదటి సారిగా కాపు, బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపి, ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమానికి రూ.263 కోట్లు కేటాయించి ఖర్చు చేశారు.
- విద్య, ఉద్యోగాల్లో కాపులకు 5% రిజర్వేషన్ కల్పించి, ఐదేళ్లలో రూ.3,200కోట్లు చేశారు. రూ.2500 కోట్ల వరకు కార్పొరేషన్ ద్వారా రుణాలివ్వడం జరిగింది. బ్రాహ్మణులకు రూ.280కోట్లు, ఆర్యవైశ్యులకు రూ.50కోట్లు, క్షత్రియులకు రూ.50కోట్లు ఖర్చు ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 4,528 మంది కాపులకు లబ్ధి, ఎన్టీఆర్ ఉన్నత

విద్యా పథకం ద్వారా రూ.28.26 కోట్లతో 1,413 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చారు. ప్రతి జిల్లాలో రూ.5 కోట్లతో కాపు భవన్‌లను నిర్మిస్తే జగన్ రెడ్డి వాటిని రద్దు చేశారు.

- బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ.500 కోట్లు ఖర్చు చేశాం. బ్రాహ్మణ పిల్లల చదువులకు "వేదవ్యాస" పథకంతో ఆర్థిక సాయం, కళ్యాణమస్తుతో పెళ్లికానుక ఇచ్చాం.
- "కశ్యప-అహల్య" పథకం ద్వారా అనాథ బాల బాలికలకు, వయో వృద్ధులకు, వితంతువులకు, విడాకులు తీసుకున్న ఒంటరి మహిళలకు, అవివాహితులైన మహిళలు సహా మొత్తం 46,187 మందికి రూ.2000 చొప్పున నెలవారీ పించన్లు అందించాం.
- "గాయత్రి" విద్యా పథకం ద్వారా పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందించాం.
- "భారతి" పథకం క్రింద 88,670మంది పేద బ్రాహ్మణవిద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చాం.
- 236 మంది పేద బ్రాహ్మణ విద్యార్థులకు రూ.23 కోట్లతో విదేశీ విద్య అందించాం.
- "వశిష్ఠ" పథకం క్రింద పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉద్యోగాలకు శిక్షణ ఇప్పించాం.
- "ద్రోణాచార్య" పథకం క్రింద, బ్రాహ్మణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పించాం.
- "చాణక్య" పథకం ద్వారా 1500 మందికి పైగా వ్యాపార/వాణిజ్య/పారిశ్రామిక రంగాల్లో శ్రద్ధ కలిగిన వారికి సబ్సిడీతో కూడిన రుణాలు అందించడం జరిగింది.
- "గరుడ"పథకంతో పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సొమ్ముతో అంత్యక్రియలు చేశాం.

## తీర్మానం

**టీడీపీ అంటే బీసీలు.. బీసీలు అంటే టీడీపీ అనేలా రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యమిచ్చిన ఏకైక పార్టీ మనది. దేశంలోనే మొట్టమొదటి సారిగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయంగా ప్రోత్సహించాం. ఆర్థికంగానూ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఫెడరేషన్లు, కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. స్వయం ఉపాధి రుణాలిచ్చాం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కూడా ప్రత్యేక కార్పొరేషన్లు పెట్టి ఆర్థికంగా తోడ్పాటు అందించాం. బీసీలంటే బలహీన వర్గాలు కాదు.. సగానికి పైగా జనాభా కలిగిన బలమైన వర్గమని గుర్తించాం. కానీ నేడు వారిని జగన్ రెడ్డి ప్రభుత్వం కేవలం ఓటర్లుగా చూస్తున్నారు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, వారి నిధులు దారి మళ్లించి అభివృద్ధిని నిర్వీర్యం చేశారు. విద్యా పథకాలు దూరం చేసి చదువుకోకుండా చేశారు. ఈ మహానాడు వేదికగా.. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పురోగతి సాధించేలా చర్యలు తీసుకుంటామని తీర్మానం చేస్తున్నాం.**

చైతన్యరథం

# రాష్ట్రాన్ని వల్లకాడులా మార్చిన జగన్

- రాష్ట్రంలో పాలనా వికేంద్రీకరణకు బదులు..అరాచక వికేంద్రీకరణ
- తాలిబన్ల మాదిరిగా రెచ్చిపోతున్న వైసీపీ గూండాలు
- పల్నాడులో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపాటు
- పోలీసులు మౌనాన్ని వీడాలని ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్



జగన్ పాలనలో నిత్యం హత్యలు, దాడులు, అత్యాచారాలతో రాష్ట్రం వల్లకాడులా మారిందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో పాలనా వికేంద్రీకరణకు బదులు... అరాచక వికేంద్రీకరణ అవుతోందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. చిలకలూరిపేటలోని తన నివాసంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. కారంపూడి మండల తెదేపా అధ్యక్షుడిపై హత్యాయత్నం అప్రజాస్వామికమని అన్నారు. కారంపూడి ఘటనను మరువముందే నరసరావుపేటలో వ్యక్తి హత్య జరగడం... పల్నాడు ప్రాంతంలో శాంతిభద్రతల దుస్థితికి నిదర్శనమని మండిపడ్డారు. పల్నాడు ప్రాంతంలో తాలిబన్ల మాదిరి వైకాపా గూండాలు రెచ్చిపోతున్నాయని ప్రత్తిపాటి ఆరోపించారు. పల్నాడును ఏం చేయాలనుకుంటున్నారో? ఈ హత్యా రాజకీయాలు ఎందుకో?.. సీఎం సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. పల్నాడును వల్లకాడు చేస్తున్నారని.. రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైకాపా వేధింపులు, దాడులు, దౌర్జన్యాలు, కబ్జాలు, బెదిరింపులు ఊరూవాడా విస్తరిస్తున్నాయని ఆరోపించారు. వైకాపా నాయకులు, కార్యకర్తల అరాచకం పరాకాష్ఠకు చేరుతోందని... సామాన్య జనం భరించలేనంత స్థాయిలో అకృత్యాలు ఉంటున్నాయని ప్రత్తిపాటి మండిపడ్డారు. జగన్‌రెడ్డి నాలుగేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను, విపక్షాలకు చెందిన ఎంతో మందిని వైకాపా నేతలు క్రూరంగా హత్య చేశారని తెలిపారు. వైకాపా రౌడీల చర్యలతో పల్నాడులో భయానక వాతావరణం నెలకొందని... ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. పల్నాడుతో పాటు రాష్ట్రంలో ప్రతిరోజూ ప్రజలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. వైకాపా నాలుగేళ్ల పాలనలో అంతా అవినీతి, అరాచకమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. అధికారమే అండగా వైకాపా నేతల అరాచకాలతో విపక్షాల కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజానీకం ప్రశాంతంగా బతికే పరిస్థితి లేకుండా పోయింది. అడ్డుగా ఉన్నవారిని అంతం చేయడం.. ఎదురు తిరిగిన వారిపై కక్ష సాధించడం పరిపాటిగా మారిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైకాపా వాళ్లు దాడులు చేస్తుంటే పోలీసులు మౌనంగా చూస్తున్నారని, గూండాలకు పోలీసులే స్వేచ్ఛనిచ్చినట్లు కనిపిస్తోందని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు మౌనాన్ని వీడాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి జోగి రమేష్‌కు లేదు

- చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నిరుద్యోగ సమస్య పరిష్కారం
- విద్యార్థి అమర్నాథ్ కుటుంబాన్ని చంద్రబాబు పరామర్శిస్తే విమర్శిస్తారా..
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



చంద్రబాబును విమర్శించే స్థాయి మంత్రి జోగి రమేష్‌కు లేదని, చంద్రబాబు విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. మంగళ వారం అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చెరుకుపల్లిలో విద్యార్థి అమర్నాథ్‌ను వైసీపీ కార్యకర్త పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేస్తే, ప్రతిపక్షనేత చంద్రబాబు కుటుంబానికి భరోసా ఇవ్వటానికి వెళితే, దానిని జోగి రమేష్ రాజకీయం చేస్తాడని ఆయన విమర్శించారు. అమర్నాథ్‌ను దారుణంగా చంపితే, ప్రభుత్వం లక్ష రూపా యలు ఇచ్చి చేయి దులుపుకోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు జోగి రమేష్ విమర్శిం చడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగు తుందని పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయిందని ఆయన విమర్శి ంచారు. వైసిపి పాలనలో అరాచక సంఘటనలు జరుగుతున్నా ముఖ్యమంత్రి కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక యువత అడ్డదారులు తొక్కడం అందుకు అమర్నాథ్ హత్య ఘటనే నిదర్శనం అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను రాజకీయ ఆర్థికంగా చైతన్యం కావాలంటే చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు ప్రజల గుండెల్లోనే ఉన్నారని చంద్రబాబు ఒకవైపు సంక్షేమం పథకాలు ఇస్తూ, మరోవైపు రాష్ట్ర అభివృద్ధి చేస్తారని ప్రజలకు నమ్మకం కలిగిం దని ఆయన అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని చంద్రబాబు చేస్తారని నిరుద్యోగులలో నమ్మకం కలిగిందని ఆయన అన్నారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని నిరుద్యోగులు ఒక నిర్ణయానికి వచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచడానికి ఆయన తీవ్రంగా ఖండించారు.

## మాలల మహాగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ఎన్.టి.ఆర్ జిల్లా తిరువూరులో ఈ నెల 27న జరిగే మాలల మహాగర్జనను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ శావల దేవదత్ పిలుపు ఇచ్చారు. పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో దేవదత్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి అంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా అన్ని గ్రామాలలో వున్న మాల సహోదరులు అందరికీ సమాచారం అందించి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులతో సమన్వయం చేసుకొని, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మాలల మహాగర్జన విజయవంతం చేయటానికి, ఒక ప్రణాళిక ప్రకారం జరగటానికి, ప్రతి మండలం నుంచి ఇద్దరికీ బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ సమావేశంలో ఎస్.సి మాల సామాజిక వర్గం నాయకులు శ్రీ బొద్దుకొళ్ళ ప్రేమరాజ్, శ్రీ బూరుగు నారాయణ, శ్రీ పిట్టా చైతన్య, శ్రీ వనపర్ల డేవిడ్ రాజు, శ్రీ కామాల రామారావు, శ్రీ మేడా రాజ శేఖర్, శ్రీ రామరాజు, శ్రీ జంగా కిషోర్, శ్రీ బెజవాడ నాని పాల్గొన్నారు.

## బీఎస్సీ విద్యార్థినికి ధూళిపూడి వెంకట రమణ ఆర్థికసాయం

- అచ్చెన్నాయుడు చేతులు మీదగా విద్యార్థిని తండ్రికి అందజేత



విజయవాడ ఆంధ్ర లయోలా కాలేజీలో మూడవ సంవత్సరం బిఎస్సీ చదువుతున్న రానుపల్లి భావన ఫీజు నిమిత్తం 15 వేల రూపాయలు చెక్‌ను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చన్నాయుడు ద్వారా భావన తండ్రికి రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ధూళిపూడి వెంకటరమణ అందజేశారు. భావన తండ్రి ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. కుమారుడు ఇంజనీరింగ్ చదువుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురికావడంతో మంచానికే పరిమితమైయ్యాడు. ఇప్పటికి కుమారుడి వైద్యం కోసం దాదాపు 20 లక్షలు పెట్టిన ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుయువత నాయకుడు ధూళిపూడి వెంకటరమణ స్పందించి తన వంతుగా భావన చదువుకు అవసరమైన రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

చైతన్యరథం

# ఆర్థిక 'శక్తి'గా మంగళగిరి మహిళలు

- ఆడపడుచులకు అండగా నిలిచిన యువనేత
- స్వయం ఉపాధితో భరోసా
- నేటి వరకూ 600 మందికి కుట్టుమిషన్లు అందజేత
- 60 రోజుల పాటు నిపుణులతో శిక్షణ
- ఆర్జనతో కుటుంబానికి ఆలంబనగా...
- శిక్షణ పొందిన మహిళల్లో బతుకుపై ధీమా
- మహానాడుకు 20 వేల నాన్‌వోవెన్ బ్యాగులు తయారీ



**ఘనంగా "స్త్రీ శక్తి" సంబరాలు**

మంగళగిరి : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించిన నాడే ఇంటితో పాటు సమాజాన్నీ కొత్త పుంతలు తొక్కిస్తారనేది మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రగాఢ విశ్వాసం. తండ్రి బాటలోనే పయనిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్...మహిళలకు స్వయం ఉపాధిలో మెళకువలు నేర్పి, తమ సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక శక్తి పెంపుదించుకునేలా తోడ్పాటు నందిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు లోకేష్ అండగా ఉంటూ వస్తున్నారు. ఎందరో చిరు, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ, టిఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఇప్పుడు మహిళలనూ చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు గానూ స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మంగళగిరి నియోజకవర్గంలోని మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడమే కాకుండా వారికి దుస్తుల రూపకల్పనలో నైపుణ్యం పెంచేలా శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 600 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందజేస్తూ, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

**ఉచిత కుట్టుమిషన్లు...60 రోజుల శిక్షణ**

మంగళగిరిలో మహిళల జీవనోపాధి, ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి సంక్షేమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇలా నియోజకవర్గంలో నేటి వరకు 15 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఒక్కో బ్యాచ్ లో 40 మంది చొప్పున 600 మంది మహిళలకు కుట్టు మిషన్లను యువ నేత నారా లోకేష్ ఉచితంగా అందజేశారు. కేవలం కుట్టు మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా శిక్షణ కూడా అందజేసి, సర్టిఫికెట్లు కూడా ఇస్తున్నారు. ఇప్పటి వరకు మంగళగిరి పట్టణం, తాడేపల్లి పట్టణం, మంగళగిరి రూరల్, తాడేపల్లి రూరల్, దుగ్గిరాల మండలాల్లో 12 బ్యాచ్ లకు శిక్షణ ఇచ్చారు. మంగళగిరి పట్టణం, రూరల్ మండలాల్లో 10 బ్యాచ్‌లు ద్వారా మహిళలు శిక్షణ తీసుకోగా, తాడేపల్లి పట్టణం, రూరల్ మండలాలో 3, దుగ్గిరాల మండలంలో 2 బ్యాచ్‌లు ద్వారా మహిళలు శిక్షణ తీసుకున్నారు.

**ఉచిత బ్యూటీషియన్ కోర్సులు...45 రోజుల శిక్షణ**

మంగళగిరి నియోజకవర్గ మహిళలకు నారా లోకేష్ టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందించడమే కాకుండా బ్యూటీషియన్ కోర్సులో కూడా ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో ఇప్పటి వరకు నాలుగు బ్యాచ్?లు ద్వారా 200 మందికి పైగా మహిళలకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో 15 మంది వరకు బ్యూటీషియన్ సెంటర్లను నిర్వహిస్తున్నారు.

**మహానాడు బ్యాగులు వారివే...**

నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి సంక్షేమం కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలు ఇప్పటికే సంపాదనార్జనలో తమ సత్తా చూపుతున్నారు. స్త్రీ శక్తిలో శిక్షణ పొందిన మహిళలు వసయూ బ్యాగ్స్ అనే సంస్థలో పని చేస్తున్నారు. ఈ సంస్థ ద్వారా వివాహాది, శుభ కార్యక్రమాలకు, మహిళలకు అవసరమైన పౌచ్ జూట్ బ్యాగ్ లు, ల్యాప్ ట్యాప్, క్యారియర్, షాపింగ్ మాల్స్ బ్యాగులు, కాటన్ బ్యాగ్స్, నాన్ ఓవెన్ బ్యాగ్ లు తయారు చేస్తున్నారు. వీరు శిక్షణలో తాము సంపాదించిన అనుభవం ద్వారా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహించిన మహానాడు ప్రతినిధుల కౌంటర్లలో నాయకులు, పార్టీ శ్రేణులకు వారు తయారు చేసిన నాన్‌వోవెన్ బ్యాగులనే పంపిణీ చేశారు. ఇలా 20 వేలకు పైగా నాన్‌వోవెన్ బ్యాగులను తయారు చేశారు.

**స్వయం ఉపాధిలో రాణిస్తున్న మహిళలు**

స్త్రీ శక్తి సంక్షేమం కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధిలో రాణిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్డర్లు తీసుకొని ఇంటి వద్ద నుంచే స్కూలు యూనిఫామ్స్, దోమ తెరలు, బెడ్ షీట్స్, దిండి కవర్లు వంటివి తయారు చేస్తూ ఆర్థిక శక్తులుగా ఎదుగుతున్నారు.

**మా బతుకుకు ధీమా లోకేష్ అన్న..**

మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. లోకేష్ అన్న ఉచితంగా అందజేసిన కుట్టు మిషన్లు తమకు జీవనాధారంగా ఉంటున్నాయన్నారు. 60 రోజుల పాటు నిపుణులు ఇచ్చిన శిక్షణ తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళలు అన్నారు. ఇపుడు తాము కూడా సంపాదిస్తున్నామని, కుటుంబ అవసరాలకు కష్టపడిన సొమ్ము వెచ్చిస్తుంటే వచ్చే ఆనందం వెలకట్టలేనిదన్నారు.

నేడు తమ కుటుంబంలో బతుకుపై ధీమా వచ్చిందంటే అందుకు కారణం లోకేష్ అన్న ఇచ్చిన స్వయం ఉపాధి భరోసేనని మహిళలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రారంభించిన "స్త్రీ శక్తి" కార్యక్రమం నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు.

## తునిలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం

- ఇంటింటి ప్రచారం నిర్వహించిన నియోజకవర్గ ఇన్ ఛార్జ్



టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తుని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ యనమల దివ్య వ్యాఖ్యానించారు. బుధవారం తుని మండలం, ఎచ్. కొత్తూరు గ్రామంలో "మీ ఇంటికి మీ దివ్య" ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలకు ప్రజలు చరమగీతం పాడాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని దివ్య కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగుయువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణన్, తెలుగుదేశం సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావు, కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, తుని మండల టీడీపీ మాజీ ప్రెసిడెంట్ వంగలపూడి బుజ్జి, తుని నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు గాది వరహాలబాబు, సిద్దా రాంబాబు, మాజీ ప్రెసిడెంట్ తమరాన రామకృష్ణ, చేపూరు సర్పంచ్ కొండ్ర నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా వెలమ కమిటీ కన్వీనర్ పోతల రాంబాబు, అరిగెల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో నిర్విరామంగా సాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో 352 రోజు పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం అందజేశారు. నిర్విరామంగా సాగుతున్న ఈ కార్యక్రమానికి బుధవారం కొంకిమళ్ల తస్విన్ భరతరాజ్ పుట్టినరోజును పురస్కరించుకుని కొంకిమళ్ల హనుమంతరావు ఆర్థిక సాయాన్ని అందజేశారు. నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్లకూడదనే ఉద్దేశంతోనే క్యాంటీన్ ద్వారా భోజనం సదుపాయాన్ని అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ నేతలు శ్రీరాం సాయి ప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, పద్మనాభుని కుటుంబరావు, కొంకిమళ్ల హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

చైతన్యరథం

# మూడు రిజర్వాయర్లు ఏమయ్యాయి..జగన్‌రెడ్డీ ?

- అట్టహాసంగా భూమిపూజ చేసిన ప్రభుత్వం.. భూసేకరణ ఎందుకు చేపట్టలేదు?
- రాప్తాడు రైతులకు జగన్ చేసిన మోసాన్ని బస్సు యాత్ర ద్వారా వివరిస్తాం- మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే విధంగా టీడీపీ హయాంలో రిజర్వాయర్ల నిర్మాణానికి శ్రీకారం చుడితే... వైసీపీ వచ్చిన తర్వాత రైతుల ఆశల్లో మట్టి కొట్టారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బస్సుయాత్ర ఈనెల 29న రాప్తాడు నియోజకవర్గం లోకి రానున్న నేపథ్యంలో ఆమె నాయకులు, కార్యకర్తలతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. రామగిరి మండలం పేరూరు నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతున్న నేపథ్యంలో పేరూరు, దుబ్బార్లపల్లి, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ ప్రాంతాలను స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. గతంలో హంద్రీనీవా నీటితో పేరూరు ప్రాజెక్టుకు శాశ్వతంగా నీరు అందిం చాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన ప్రాజెక్టు గురించి గుర్తు చేసుకున్నారు. సుమారు 8వందల కోట్లకు పైగా నిధులతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తూ... ప్రత్యేక కాలువ ద్వారా పేరూరు డ్యామ్‌కు శాశ్వత ప్రాతిపదికన సాగు నీళ్లు అందించాలనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్టు తెలి పారు. భూసేకరణ దాదాపు పూర్తి చేసి.. పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. టీడీపీ హయాంలో 30 శాతం పనులు పూర్తి చేయడం జరిగిం దని, అవంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టులలో మార్పులు చేయడంతో ప్రాజెక్టు పనులు నిలిచి పోయాయన్నారు. సీఎం జగన్ వర్చువల్ ద్వారా అట్టహాసంగా ప్రాజెక్టుకు భూమి పూజ చేసినప్పటికి ఇప్పటి వరకు భూసేకరణ చేయలేదన్నారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇప్పటికే ప్రాజెక్టు పూర్తి చేసినట్టు గొప్పలు చెప్పు కుంటుంటారని.. కానీ మూడేళ్లైనా ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలను బస్సు యాత్ర ద్వారా ఎండగడ తామన్నారు. టీడీపీ భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రను ప్రజలు విజయవంతం చేయాలని సునీత కోరారు.

# నీరు-చెట్టు బిల్లులు నాలుగేళ్లగా పెండింగ్‌లో పెట్టటం చాలా దారుణం

**యువగళం పాదయాత్రలో లోకేష్‌కి పెండింగ్ బిల్లులపై వినతి పత్రం సమర్పించిన సాగునీటి వినియోగదారుల రాష్ట్ర సమాఖ్య సంఘం**



రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల్లో నీరు- చెట్టు బిల్లులు నాలుగేళ్లుగా పెండింగ్‌లో పెట్టారని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు విన్నవించారు. ఆ మేరకు వినతి పత్రం సమర్పించారు. తిరుపతి జిల్లా రాపూరులో యువగళం పాదయాత్రలో 132రోజు సాయంత్రం ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ రాపూరు సుందర రామిరెడ్డి,కృష్ణా డెల్టా డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు, రాష్ట్ర నీరు- చెట్టు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కౌవులూరి రాజ చంద్రమౌళితో కూడిన ప్రతినిధుల బృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ నీరు -చెట్టు ఫిర్యాదుల విభాగం గత సంవత్సరకాలముగా పనులు చేసిన రైతులు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ టీం తో సమన్వయం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా నీరు- చెట్టు బిల్లులు పెండింగ్లో పెట్టగా పనిచేసిన రైతులతోనూ, నీటి సంఘాల ప్రతినిధులతోనూ ఇప్పటి వరకు ఉమ్మడి 13 జిల్లాల్లో రాష్ట్ర హైకోర్టులో 7891 రిట్ పిటిషన్‌లు వేయగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో 5024 ధిక్కార పిటిషన్లు వేశామని వాటికి సంబంధించి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2022 నుంచి జూన్ 2023 వరకు 14 జీవోలు రూ.940 కోట్లకు ఇచ్చిందని, వాటిలో నుంచి రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.670 కోట్లు వేయటం జరిగిందని, ఇంకా ధిక్కార పిటిషన్లకు సంబంధించి రూ.270 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉందని నారా లోకేష్‌కి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ రైతులకు మొత్తం రూ.1277 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించేదాకా పోరాడాలని నీరు- చెట్టు ఫిర్యాదుల విభాగానికి సూచన చేశారు. రైతుల ఖాతాల్లో రూ.670 కోట్లు జమ కావటానికి విశేషంగా కృషి చేసిన నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, సభ్యులకు అభినందనలు తెలియజేసి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నీరు-చెట్టు పనులు చేసిన రైతులకు అండదండగా ఉంటామని తెలియజేశారు.

## తెదేపా తీర్థం పుచ్చుకున్న వైసీపీ కుటుంబాలు



ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణం 7 వవార్డ్ శివానగర్ లో ఉన్న వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పని చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్ల తెదేపా నియోజకవర్గ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. పార్టీలోకి చేరిన వారిలో ఇనయతుల్లా, ఇమ్రాన్, ఆఫ్రిద్, అక్రమ్, షబ్బీర్, నరేష్, రాజా, అన్వర్ పవన్,కలాం తదితరులు ఉన్నారు.

# ఈ సారి జమ్మలమడుగులో టీడీపీ జెండా ఎగరాల్సిందే!

- భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి
- నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు చిదిపిరాళ్ల భూపేష్ సూచన



ఇటీవల మహానాడు వేదికగా విడుదల చేసిన మొదటి విడత మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చిదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి శ్రేణులకు సూచించారు. బుధవారం ఎర్రగుంట్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశమైన ఆయన చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోను శ్రేణులు ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జమ్మలమడుగులో టీడీపీ జెండా ఎగురవేయాలని తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని శ్రేణుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అన్ని వర్గాలను ముంచిన వైసీపీ ప్రభుత్వం

- రైతుల పాలిట ధృతరాష్ట్రుడి కౌగిలి వైఎస్ఆర్ పార్టీ
- వైసీపీ వచ్చిన తరువాత ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా
- ఆ బాధల నుండే టీడీపీ మినీ మ్యానిఫెస్టో వచ్చింది
- అన్ని వర్గాలకు ఈ మ్యానిఫెస్టో గురించి చెప్పండి
- పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ పిలుపు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని వర్గాలను ముంచిందని.. ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 1వ వార్డ్ నుంచి 20 వ వార్డు వరకు తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 వార్డులకు సంబంధించిన క్లస్టర్ ఇన్చార్జిలు, సెక్షన్ ఇంచార్జిలు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటే.. యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ పార్టీ అని.. అయితే ఈ నాలుగు వర్గాలను జగన్ ముంచేశారని శ్రీరామ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఒక్కరికీ ఉద్యోగ అవకాశం కల్పించకుండా యువతను, కార్మికులకు సరైన ఉపాధి లేకుండా చేశారని, ఇటు రైతులకు అవి చేస్తాం.. ఇవి చేస్తాం అంటూ వారిని మోసం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీని కూడా నిలువునా ముంచారని.. ఇలా ఆ పార్టీ పేరులో ఉన్న అన్ని వర్గాలను నాశనం చేశారని శ్రీరామ్ విమర్శలు చేశారు. ముఖ్యంగా వైసీపీ రైతుల పాలిట ధృతరాష్ట్రుని కౌగిలిలా మారిందన్నారు. ఇలా అన్ని వర్గాలు పడుతున్న బాధల నుంచి టీడీపీ మినీ మ్యానిఫెస్టో వచ్చిందన్నారు. ఇందులో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పథకం రావాలంటే ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని.. చివరకు వాలంటీర్లు దయదలిస్తే కానీ పథకాలు అందడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో ఇలాంటివి ఉండబోవన్నారు. చంద్రబాబు హామీ ఇచ్చారంటే... అన్నీ ఆలోచించుకునే ఇస్తారని.. అందుకే ఈ మినీ మ్యానిఫెస్టో మన భవిష్యత్ గ్యారెంటీ లాంటిదన్నారు. ఈ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ చేర్చాలన్నారు. సెక్షన్ ఇన్‌ఛార్జిలు ముఖ్యంగా ప్రతి గడపకు వెళ్లి ఈ పథకాల గురించి వివరించాలన్నారు. అవసరమైన చోట నేను కూడా మీతో పాల్గొంటానని.. పార్టీ అధినేత ఇచ్చిన మంచి అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ సూచించారు.

## లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

- టీడీపీ నెల్లూరు సిటీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



నెల్లూరు జిల్లాలో వైసీపీ కంచుకోటను లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర షేక్ చేస్తోందని టిడిపి సిటీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అన్ని స్థానాల్లో గెలుపు సాధిస్తుందని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పాదయాత్ర పై సన్నాహక సమావేశం కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి , నగర అధ్యక్షులు మధుతో కలిసి నిర్వహించారు.. అంతకు ముందు టిడిపి సీనియర్ నేత తూపిలి రఘునాథ్ మృతికి సంతాపం తెలిపారు.. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ.. సిటీ నియోజకవర్గంలో జరిగే పాదయాత్ర పై 8 నుంచి 14 డివిజన్ల కు చెందిన క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించి.. పలు సూచనలు చేశారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాలని పిలుపిచ్చారు. మాజీ కార్పొరేటర్ పిట్టసత్య, శ్రీనివాసులు, జాఫర్ షరీఫ్, మొయినుద్దీన్, ఇక్బాల్, కిషోర్, జనపల సుధీర్, వెంకయ్య యాదవ్ రియాజ్ ,వార్డు అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పామర్రులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్య కార్యక్రమం

- ఇంటింటి ప్రచారం చేపట్టిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా



తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మానిఫెస్టోపై పామర్రు పట్టణంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఇంటింటి ప్రచారం చేపట్టారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. సంపద సృష్టి, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. మహిళా శక్తిని గౌరవించే మహాశక్తి, అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, యువతకు తోడుగా నిలిచే యువగళం, బీసీల రక్షణ చట్టం, పూర్ టురిచ్ పథకం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, ఈడే గంటయ్య రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పానుగంటి సందీప్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కె.దరాశిపల్లి శ్రీనివాస్, చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, దావు సుబ్రహ్మణ్యం, చాట్ల చిన్న రమేష్, శిలం చింతేశ్వరరావు, జన్ను గౌతమ్, ముళ్లపూడి జయరాజు, రావూరి నాని, వంగపాటి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో మంద్రు పద్మావతికి టిఫిన్ బండి అందజేత



మంగళగిరి పట్టణ పరిధిలోని 5వ వార్డుకి చెందిన టిఫిన్ వ్యాపారి మంద్రు పద్మావతికి నారా లోకేష్ సహకారంతో పట్టణ పార్టీ నాయకులు టిఫిన్ బండిని అందజేశారు. 5వ వార్డుకి చెందిన మంద్రు పద్మావతి అద్దె టిఫిన్ బండిపై టిడ్కో గృహ సముదాయం వద్ద టిఫిన్ వ్యాపారం చేస్తూ జీవనము సాగిస్తున్నారు. సొంత బండి లేక తమకు వ్యాపారం చేసుకునేందుకు టిఫిన్ బండిని అందజేయవలసినదిగా ఇటీవల నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. తమ జీవనోపాధి నిమిత్తం పద్మావతికి టిఫిన్ బండిని బుధవారం టీడీపీ నాయకులచే లోకేష్ అందజే యించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 5వ వార్డు పార్టీ అధ్యక్షులు జొన్నాదుల రామాంజనేయులు, అన్నం నాగబాబు, మునగపాటి వెంకటేశ్వరరావు, వాకా మాధవరావు, సింహాద్రి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి రుద్రముని రాజీనామా.. టీడీపీలో చేరిక



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం గుడిబండ వైఎస్సార్ పార్టీకి చెందిన రుద్రముని వైఎస్సార్ పార్టీ నుండి టీడీపీలోకి మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో చేరారు. మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, గుడిబండ మండల అధ్యక్షు డు మద్దనకుంటప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, ఆసుపత్రి మాజీ కమిటీ ఛైర్మన్ శివకుమార్, బుదిపల్లి, జయ రామ్, నారాయణప్ప,నజీర్, బదిపల్లెప్ప, నిరంజన్, నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మి నరసప్ప,శ్రీరామప్ప, మాస్ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఎన్నికల కమిషనా.. లేక వైసీపీ కమిషనా..?

- మీడియా సమావేశంలో మండిపడ్డ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వైఎస్ జగన్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఎన్నికల కమిషన్ విలువులను మంట గలిపారని మాజీ మంత్రి, టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర మండిపడ్డారు. బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. నాకు ఓటు ఉందని ఏ ఒక్కరైనా గుండె మీద చేయి వేసుకొని ధైర్యంగా ప్రకటించగలరా చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా వైసీపీ రంగు పులుముకుందని ఆయన ఆరోపించారు. మచిలీపట్నంలో ఓట్ల అవకతవకలకపై ఫిర్యాదు చేస్తే ఒక్క అధికారి కూడా స్పందించిన పాపాన పోలేదన్నారు. మేము ఫిర్యాదు చేస్తే మీకేంటి సంబంధం ఓటరు వచ్చి ఫిర్యాదు చేసుకుంటాడు కదా అని సమాధానం చెబుతారు.. తప్పు ఫిర్యాదు చేసిన దానిపై ఒక్కరంటే ఒక్క అధికారి కూడా చర్యలు తీసుకోలేదన్నారు. వాలెంటీర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని, ఎవరి ఓటు ఎక్కడికి మార్చారో వాలెంటీర్ దగ్గర పూర్తి సమాచారం ఉందన్నారు. ఆ డేటా ప్రకారం దొంగ ఐడీలు రూపొందించి ఓట్లు వేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.

**టీడీపీ నేత దిలీప్ మాట్లాడుతూ....** ఓటర్ల జాబితా తయారు చేయడానికి ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా తయారీకి రూల్ నెం. 6 ని పాటించాలి. రూల్ నెం. 6 డోర్ నెంబర్లు అన్ని కూడా ఒక లైన్‌లో ఉండాలి. సాధ్యమైనంత వరకు ఒక వీధిలోని ఓట్లు అన్ని ఒకే బూత్‌లో ఉండాలి అని, కానీ బందరు ఎన్నికల అధికారులు ఒక విధానాన్ని కూడా పాటించకుండా పూర్తిగా వారికి ఇష్టం వచ్చినట్లు ఓటర్ల జాబితా తయారు చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు వేరు వేరు బూతుల్లోకి మార్చారు. రెండు కిలోమీటర్లు దాటి ఓట్లను వేరే బూత్‌లలోకి మార్చారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు హక్కును తొలగించే దుర్మార్గమైన దుస్థితికి వైసీపీ ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డల పరిస్థితి దారుణం

- అధికారపార్టీ నేతలపై వస్తున్న లైంగిక ఆరోపణలపై ఎమ్మెల్సీ కవిత స్పందించాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలపై రోజు రోజుకు దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, అయినా ప్రభుత్వం మాత్రం చూస్తూ ఉండిపోవడం తప్ప కనీస చర్యలు తీసుకోకపోవడం దారుణమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న మండిపడ్డారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేపై వస్తున్న లైంగిక వేధింపుల ఆరోపణలపై మహిళా కమిషన్ ఎందుకు సుమోటోగా కేసులను తీసుకోవడం లేదు? అది రాష్ట్ర మహిళా కమిషన్‌నా..? లేక కల్వకుంట్ల వారి కమిషన్‌నా? వీటిపై రాష్ట్ర హోంమంత్రి ఎందుకు మాట్లాడరు? మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఎందుకు మాట్లాడరు? అని ఆమె ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలపై వస్తున్నలైంగిక ఆరోపణలపై ఎమ్మెల్సీ కవిత స్పందించాలని జోత్స్న డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమంపై దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా జూన్ 13వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమ దినోత్సవాన్ని బీఆర్ ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారని, కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేల పైనే లైంగిక ఆరోపణలు రావడం బాధాకరమన్నారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం 2019 - 21 సంవత్సరంలో ఫోక్సో కేసులు, మహిళలపై సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, శిక్షలు మాత్రం చాలా తక్కువ పడుతున్నాయన్నారు. 2019లో మహిళలపై సైబర్ నేరాలు 288 కేసులు రిజిష్టర్ కాగా, అందులో ఒక కేసులో మాత్రమే నేరస్థుడికి శిక్ష పడిందన్నారు. 2021లో 883 కేసులు రిజిష్టర్ కాగా.. అందులోనూ ఒక్కరికే మాత్రమే శిక్ష పడటం గమనర్హమన్నారు. మహిళలకు అత్యంత భద్రత ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్సీ కవిత చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా? అని జోత్స్న నిలదీశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణకు సంబంధించి ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, పార్టీకి చెందిన ఎమ్మెల్యేలపై వస్తున్న లైంగిక వేధింపుల ఆరోపణలపై ప్రభుత్వం నిష్పక్ష పాతంగా విచారణ జరిపించాలని జోత్స్న డిమాండ్ చేశారు.

### వల్లూరులో అనుమతిలేని మట్టి, ఇసుక అక్రమ రవాణా

కడప జిల్లా వల్లూరు మండలంలో అనుమతి లేని మట్టి, అక్రమ ఇసుకు రవాణాను ఆపాలని వల్లూరు మండలం టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వరరెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డిలు ధ్వజమెత్తారు. రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్తా నర్సింహారెడ్డి ఆదేశానుసారంగా వల్లూరు మండల తాసిల్దార్‌కి, సబ్ ఇన్స్పెక్టర్‌కి అక్రమ మట్టి, ఇసుక రవాణాను ఆపాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. చెరువులలో పర్మిషన్ లేకుండా విచ్చలవిడిగా మట్టి తవ్వకాలను కూడా ఆపాలని లేనిచో అడ్డుకుంటాని హెచ్చరించారు. టి రాఘువ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు నాగ సుబ్బా రెడ్డి, ఓబులేష్ యాదవ్ పాల్గొన్నారు.



# తాలిబన్లను మించిపోతున్న వైసీపీ అరాచకాలు

- కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్యలకు బీసీలపై జరుగుతున్న అకృత్యాలు కనిపించవా?
- పదవుల కోసం బీసీల హక్కుల్ని తాకట్టు పెట్టినవారిని రాష్ట్రం నుండి తరిమి కొడతాం

రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు తాలిబన్లను మించిపోతున్నాయని, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో సుమారు 26 మంది బీసీల్ని వైసీపీ రౌడీలు అత్యంత కిరాతకంగా, పాశవికంగా హత్య చేయడంతో పాటు వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో బీసీల పై జరుగుతున్న దాడులు, అకృత్యాలు బీసీ నేతలుగా చలామణి అవుతున్న ఆర్.కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్యలకు కన్పించడం లేదా? అని ప్రశ్నించారు. పదవుల కోసం బీసీ హక్కుల్ని తాకట్టు పెట్టే వారిని రాష్ట్రం నుంచి తరిమి కొడతా మని గురుమూర్తి ధ్వజమెత్తారు. బుధవారం విజయవాడ లోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో



బీసీలు దశాబ్దాలుగా అనుభవిస్తున్న రేజర్వేషన్లు రద్దు చేసి, రాజకీయ అవకాశాలు బీసీలకు దూరం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు. బీసీల అభ్యున్నతకై వినియో గించాల్సిన రూ. 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్ళించి దోచుకున్నారని. స్వయం ఉపాధితో సొంత కాళ్లపై నిలబడేలా చేసేందుకు ఉపయోగపడే కార్పొరేషన్లను రాజకీయ నిరుద్యోగ పునరావాస కేంద్రాలుగా మార్చి వ్యవస్థను నాశనం చేశారని మండి పడ్డారు. బీసీలకు చెందిన 30కి పైగా సంక్షేమ పథకాలు, సామాజికాభివృద్ధి కార్యక్రమా లు రద్దు చేయడం దుర్మార్గ మన్నారు. బీసీలపై జరుగుతన్న దాడులపై నోరు మెదపలేని అధికార పార్టీ బీసీ నేతలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షులు పూతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి
- ఉత్సాహంగా పాల్గొన్న తెలుగుదేశం కార్యకర్తలు
- బాణా సంచా పేలుస్తూ, పూలదండలతో హారతులిచ్చిన మహిళలు





రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమమే టిడిపి ప్రధాన ధ్యేయమని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్.మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన గాలివీడు గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ , మన రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది ముస్లిం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో వినియోగించిదన్నారు.. ప్రధానంగా ముస్లిం మైనారిటీలకు మసీదు నిర్మాణాలకు నిధులు, అజరత్తులు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు ,పెళ్లి కానుక ,హాజ్‌యాత్రకు నిధులు ,విదేశీయ విద్య వంటి వినూతన పథకాలను అందచేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి శూన్యం అని అరాచకాలు ,ఆగడాలు, దురాక్రమణలు తప్ప ప్రజలకు చేసింది శూన్యమని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని మహాశక్తి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 మేర ఆర్థిక సహాయం, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో పిల్లలందరికీ ఏడాదికి 15000, దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము వంటి సౌకర్యాలను కలిగించడం జరుగుతున్న దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి,రాష్ట్ర రైతు కార్యదర్శి వెంకటశివారెడ్డి, మాజీ ఎంపీటీసీ పార్వతమ్మ , మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య సర్పంచ్‌లు పార్థసారథి రెడ్డి తెలుగు యువత అధికార ప్రతినిధి శ్రీనివాసులు రెడ్డి , షబ్బీర్ భాష ,మహ్మద్ గౌస్ అమానుల్లా ,అజీజ్ ,కుమార్ నాయుడు, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్ ఈశ్వర్ రెడ్డి చిన్నపరెడ్డి ప్రభాకర్ నాయుడు ప్రభాకర్ రెడ్డి ,భద్రప్ప నాయుడు , మాజీ ఎంపీటీసీలు రెడ్డి ప్రసాద్ రెడ్డి, వెంకట రమణ, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సత్యరెడ్డి మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్, మహబూబ్ బాషా,మాజీ వాటర్ షెడ్ చైర్మన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి,మాజీ టీడీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరరాఘవులు, రెడ్డప్పరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,నాగేశ్వరరావు ,ఐటీడీపీ నాయకులు సాయి ప్రసాద్ రెడ్డి,జక్రియా, మైనారిటీ నాయకులు, అకౌంట్ భాష, టోపి వలి సాబ్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మద్దతు చంద్రబాబుకే : మాలేపాటి

- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగల సత్తా ఒక్క చంద్రబాబుకే ఉంది
- టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారం
- చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మాలేపాటి పిలుపు



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగల సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకి ఉందని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. కావలి పట్టణ మద్దూరుపాడు 1వ వార్డులో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మద్దురుపాడులోని అంకమ్మ దేవాలయం వద్ద నుండి ప్రతి ఇంటికి తిరుగుతూ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు. అంతేకాక అక్కడి మహిళలు తమతోపాటు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తడుస్తూ కార్యక్రమంలో ముందుకు సాగడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు చంద్రబాబు నాయుడుకి ముందుగానే మద్దతు తెలపడం చాలా ఆనందంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు మార్చే విధంగా చంద్రబాబు నాయుడు పథకాలు అమలు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును గెలిపిస్తే ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి డోకా ఉండదని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, పగలు రేయి అనక శ్రమిస్తున్న నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జితోపాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, కొండా వెంకట్రావు, కొమర వెంకటేశ్వర్లు, పిలిమిట్ల సుబ్రహ్మణ్యం, రాధమ్మ, జంపని ప్రసాద్, శ్రీనివాసులు, డామినేటి శ్రీనివాసులు, రమేషు, పిలిమిట్ల నారాయణ, పిలిమిట్ల వెంకటనారాయణ, ఏలూరు రమణయ్య, బుట్ట పేరయ్య, పిలిమిట్ల వెంకటేశ్వర్లు, నివాస్, నాగరాజు, వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీతోనే సామాన్య ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

**- గన్నవరం పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం మండల తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ" ప్రచార కార్యక్రమాన్ని, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబునాయుడు మాట్లాడుతూ... సంక్షేమం,అభివృద్ధి, సామాజిక న్యాయం అనే పునాదులపై ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ... ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలను వివరించారు. మహిళా శక్తి పథకం కింద 18 ఏళ్లు నుండి ప్రతి మహిళకు రూ.1500 ఆర్థిక సహాయం, తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి 15వేల రూపాయల ఆర్థిక సాయం, దీపం పథకంతో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అన్నదాతలకు ఏడాదికి రూ.20 వేలు, నిరుద్యోగులకు రూ.3 వేల భృతి, 20 లక్షల ఉద్యోగాల కల్పన, బీసీ రక్షణ కోసం ప్రత్యేక చట్టం, ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు, పూర్ టూ రిచ్ లో భాగంగా పేదల్ని సంపన్నులను చేయడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు,

# దొరకని మినీ జలాంతర్గామి ఆచూకీ

## సాగర లోతుల్లో కొనసాగుతున్న అన్వేషణ

ఎప్పుడో 1912లో మంచుకొండను ఢీకొట్టి సాగర గర్భంలో మునిగిపోయిన టైటానిక్ నౌక శిథిలాల సందర్శనకు వెళ్లి అట్లాంటిక్ సాగర జలాల లోతుల్లో గల్లంతైన మినీ జలాంతర్గామి కోసం అన్వేషణ కొనసాగుతోంది. మినీ జలాంతర్గామి (టైటానిక్ సబ్‌మెర్సిబుల్ ) కనిపించడం లేదు కానీ, ' కొన్ని శబ్దాలు' వినిపించాయని అమెరికా కోస్ట్ గార్డ్ సిబ్బంది తెలిపారు. టైటానిక్ శిథిలాలు సముద్రగర్భంలో 3,800 మీటర్ల లోతులో పడి ఉన్నాయి. అమెరికాకు చెందిన ఓషన్ గేట్ సంస్థ ఈ శిథిలాలను సందర్శనకు భారీ రుసుములతో సందర్శకులను తీసుకెళ్లింది. ఐదుగురు సందర్శకులతో టైటానిక్ సబ్‌మెర్సిబుల్ బయలుదేరి వెళ్లిన కొద్ది గంటల్లోనే మాతృ నౌక పోలార్ ప్రిన్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. మొబైల్ డికంప్రెషన్ ఛాంబర్‌తో కూడిన కెనడియన్ నౌక, 4,000 మీటర్ల వరకు నీటి అడుగున దిగగలిగే రోబోట్‌ను కలిగి ఉన్న ఫ్రెంచ్ పరిశోధన నౌక అటలాంటేతో సహా ఇతర నౌకలు ఈ అన్వేషనలో పాలుపంచుకుంటున్నాయి. సముద్రాల్లో మునిగిపోయే నావికాదళ విమానాలు, చిన్న నౌకలు, భారీ సముద్రగర్భ




వస్తువుల అన్వేషణకు ప్రత్యేకంగా తయారు చేసిన ఫ్లైఅవే డీప్ ఓషన్ సాల్వేజ్ సిస్టమ్‌ను పంపిస్తున్నారు. అమెరికాకు చెందిన రెండు సీ -130 ఎయిర్‌క్రాఫ్ట్‌లు కూడా రంగంలోకి దిగాయి. అలాగే రెండు కెనడియన్ విమానాలు కూడా ఈ అన్వేషణలో భాగం పంచుకుంటున్నాయి. లోతైన సముద్ర పరిశోధనలు, పునరుద్ధరణ కార్యకలాపాలలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన బ్రిటిష్ కంపెనీ మాగెల్లాన్ నుండి ఆర్వోవీ (రిమోట్ ఆపరేటెడ్ అండర్ వాటర్ వెహికల్స్) లు కూడా రంగంలోకి దిగాయి.



బెంగళూరు సంగీతకారుడు, గ్రామీ అవార్డు గ్రహీత

## రికీ కేజ్‌కు వైట్‌హౌస్ ఆహ్వానం

ప్రముఖ సంగీతకారుడు, మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత రికీ కేజ్‌కు గురువారం వైట్‌హౌస్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానం అందింది. ట్విట్టర్‌లో కేజ్ ఈ విషయం తెలియజేశారు. కాగా భారతీయ ప్రవాసులు ఎంతో గర్వించే  ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో మీరు బెంగళూరులోని పౌరులకు ప్రాతినిధ్యం వహించగలరు అని రికీ కేజ్‌ను అభినందిస్తూ బయోటెక్ దిగ్గజం బయోకాన్ ఎక్జిక్యూటివ్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా

## పాంగాంగ్ సరస్సు వద్ద ఆర్మీ సిబ్బంది యోగాసనాలు

లడఖ్: 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత ఆర్మీ సిబ్బంది బుధవారం లడఖ్‌లోని పాంగాంగ్ సరస్సు వద్ద యోగా చేశారు. దేశ రాజధానిలోని ఢిల్లీ కంటోన్మెంట్‌లో ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే కూడా యోగా చేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, నావికాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్‌తో కలిసి కేరళలోని కొచ్చిలో ఐఎన్ఎస్ విక్రాంత్ నౌకలో యోగా చేశారు. భారతదేశ పిలుపుతో 180 కంటే ఎక్కువ దేశాలు యోగా దినోత్సవం కోసం కలిసి వచ్చాయి. ఇలా ఉంటే 2014లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాంలో యోగా దినోత్సవం కోసం ప్రతిపాదన వచ్చినప్పుడు అనేక దేశాలు మద్దతు ఇచ్చాయని ప్రధాని మోదీ వీడియో సందేశం ద్వారా తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. యోగా వల్ల ఒనగూరే అనేక ప్రయోజనాల గురించి అవగాహన పెంచడానికి, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సుకు ఇది ఒక వేదికగా పనిచేస్తుంది.

# త్వరలో భారత్‌కు టెస్లా: మస్క్



న్యూయార్క్: వీలైనంత త్వరగా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని కంపెనీ చూస్తున్నట్లు  విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మంగళవారం తెలిపారు. న్యూయార్క్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీతో బుధవారం మస్క్ సమావేశమయ్యారు. అనంతరం మస్క్  మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి గురించి ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో తపన పడుతున్నారన్నారు. భారతదేశంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టడానికి మమ్మల్ని ఆయన ప్రోత్సహిస్తున్నారన్నారు. భారతదేశంలో ప్రవేశించేందుకు సరైన సమయాన్ని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నామని మస్క్ విలేకరులతో అన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటించాలని తాత్కాలికంగా ప్లాన్ చేస్తున్నట్లు మస్క్ తెలిపారు. వాస్తవానికి భారత్‌లో అడుగుపెట్టాలని టెస్లా చాలా కాలంగా ప్రయత్నిస్తోంది.అయితే దిగుమతి సుంకాల తగ్గింపు కోసం టెస్లా ప్రయత్నాల కారణంగా ఆ ప్రణాళిక ఆలస్యమైంది. టెస్లా భారతదేశంలోకి ప్రవేశించాలనుకుంటున్నట్లు 2021లో మస్క్ ట్వీట్ చేశాడు అయితే దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. సుంకాలు తగ్గించాలని టెస్లా కోరింది. అయితే  పన్ను మినహాయింపులను పరిగణనలోకి తీసుకునే ముందు కంపెనీ స్థానికంగా కార్లను తయారు చేయాలని భారత ప్రభుత్వం కోరుతోంది.

ఉక్రెయిన్‌కు అమెరికా

# మరో 130 కోట్ల డాలర్ల సాయం



లండన్: రష్యాతో యుద్ధంతో అతలాకుతలమవుతున్న ఉక్రెయిన్‌కు అమెరికా 1.3 బిలియన్ డాలర్ల తాజా అర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఉక్రెయిన్ పునర్నిర్మాణంలో సహాయం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చెప్పారు. లండన్‌లో బుధబారం జరిగిన ఉక్రెయిన్ పునర్నిర్మాణ సమావేశంలో బ్లింకెన్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో జీవితాలను పునర్నిర్మించడం, దేశాన్ని పునర్నిర్మించడం, భవిష్యత్తును పునర్నిర్మించడం తమ బాధ్యత అన్నారు. ఉక్రెయిన్ విధ్వంసానికి రష్యా కారణమవుతోంది.. చివరికి ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చును రష్యానే భరిస్తుందని ఆయన అన్నారు. బ్రిటన్, యూరోపియన్ యూనియన్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2022 ఫిబ్రవరిలో రష్యా దాడి చేసినప్పటి నుండి ఉక్రెయిన్‌కు అమెరికా అందించిన 6300 కోట్ల డాలర్ల సాయానికి ప్రస్తుత సాయం అదనం.

## మరో అబ్దుల్ సలాం...

# ఈ సారి మరో దళిత బిడ్డ బలయ్యాడు.

నేరం ఒప్పుకోవాలంటూ లాఠీ దెబ్బలు

## దళిత యువకుడి బలవన్మరణం

- సెల్ఫీ వీడియోలో పోలీసులపైనే ఆరోపణలు
- సాయంత్రానికి మాటమార్చిన మృతుడి తల్లి

నంద్యాల నేరవిభాగం, మహానంది, న్యూస్‌టుడే: 'హాయ్ ఫ్రెండ్స్ మీరు ఈ వీడియో చూసేసరికి నేను ఉంటానో లేదో తెలియదు. పోలీసులు నాపై బండి దొంగతనం కేసు వేశారు. సీసీ కెమెరాలో నాలాగే ఉన్న వ్యక్తి కనిపించాడని చెబుతున్నారు. అందులో ఉన్నది నేను కాదు. అయినా నన్ను సోమవారం రాత్రి స్టేషన్‌కు తీసుకెళ్లి నేరం ఒప్పుకోవాలని కొట్టారు. రాత్రికి ఇంటికి పంపేశారు. మళ్లీ ఉదయాన్నే రమ్మన్నారు. చేయని నేరం ఒప్పుకొంటే నాపై దొంగగా ముద్ర పడిపోతుంది. దొంగతనం ఒప్పుకొంటే ఆ బండిని ఎక్కడి నుంచి తెచ్చివ్వాలి ఫ్రెండ్స్? మా కాలనీలో అందరూ నన్ను దొంగ



సెల్ఫీ వీడియో తీసుకుంటున్న చిన్నబాబు



చిన్నబాబు వీపుపై పోలీసులు కొట్టిన దెబ్బలు

మంగళవారం ఉదయం నిద్ర లేవగానే టిఫిన్ తెచ్చుకుం

## ? ఏమిటీ వేధింపులు?

### బడుగు బలహీనవర్గాలని బ్రతకనివ్వరా జగన్ రెడ్డి?

